



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 279 పేజీలు :12 సంపాదకులు : గంట్యాడ అప్పారావు ప్రచురణ : ఒంగోలు ఆదివారం 15 జూన్ 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 279 PAGES :12 EDITOR : GANTYADA APPARAO PUBLISHED :ONGOLE SUN 15 JUNE 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Ongole, Kakinada, Visakhapatnam, Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur

### ఆపరేషన్ సిందూర్ అనంతరం తొలిసారి విదేశీ

## పర్యటనకు వెళుతున్న ప్రధాని మోదీ

- ప్రధాని నరేంద్ర మోదీ జూన్ 15 నుంచి 19 వరకు విదేశీ పర్యటన
- తొలుత సైప్రస్, తర్వాత కెనడా, చివరగా క్రొయేషియాలను సందర్శన
- కెనడాలోని కాననాస్కిస్‌లో జీ-7 సదస్సులో పాల్గొననున్న ప్రధాని
- ఇంధన భద్రత, ఏఐ, క్వాంటం అంశాలపై కీలక చర్చల్లో భాగస్వామ్యం
- రెండు దశాబ్దాల తర్వాత సైప్రస్‌కు, తొలిసారిగా క్రొయేషియాకు భారత ప్రధాని
- యూరోపియన్ యూనియన్‌తో బంధాల బలోపేతంపై ప్రత్యేక దృష్టి



వివరాలు 2లో..

### అందుకే జగన్ అంటే నమ్మకం... బాబు అంటే

## మోసం అని ప్రజలు అనుకుంటున్నారు

- తల్లికి వందనంపై చంద్రబాబు మాట తప్పారంటూ రోజా ఫైర్
- కేంద్రీయ విద్యాలయాల్లో చదివేవారిని అనర్హులను చేశారని ఆరోపణ
- మోసం చేసిన మిమ్మల్ని ఏమనాలి బాబు గారూ అంటూ ట్వీట్

పెన్ పవర్ డెస్క్:తల్లికి వందనం పథకం విషయంలో చంద్రబాబు ప్రభుత్వం మాట తప్పుతోందని, తల్లులను మోసం చేస్తోందని వైసీపీ నేత, మాజీ మంత్రి రోజా తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఎన్నికల

వివరాలు 2లో..



### నా తండ్రి ఇలాగే మరణించారు..

## వారి బాధను అర్థం చేసుకోగలను

- అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై రామ్మోహన్ నాయుడు ఉన్నతస్థాయి సమీక్ష
- దర్యాప్తునకు ఐదుగురు సభ్యుల కమిటీ ఏర్పాటు చేసినట్లు వెల్లడి
- హోంశాఖ సెక్రటరీ నేతృత్వంలో మరో ప్రత్యేక బృందం
- లభ్యమైన బ్లాక్ బాక్స్, విశ్లేషణ తర్వాత వివరాలు వెల్లడిస్తామన్న మంత్రి



పెన్ పవర్ డెస్క్:"నా తండ్రి కూడా ప్రమాదంలోనే మరణించారు. అహ్మదాబాద్ ఎయిరిండియా విమాన ప్రమాద ప్రభావ కుటుంబాల బాధ నాకు తెలుసు.. నేను అర్థం చేసుకోగలను" అని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాద ఘటనను

వివరాలు 2లో..

## కూర్మ గ్రామంలో అగ్ని ప్రమాదం దురదృష్టకరం

- కూర్మలో ఆధ్యాత్మిక కేంద్రానికి నిప్పు, భారీ ఆస్తి నష్టం
- దుండగుల పనేనని నిర్వాహకుల ఆరోపణ, దర్యాప్తు ముమ్మరం
- ఘటనపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి
- లోతైన విచారణ జరపాలని పోలీసులకు ఆదేశం
- కూర్మ గ్రామ పునరుద్ధరణకు పూర్తి సహాయంపై భరోసా



పెన్ పవర్ డెస్క్: శ్రీకాకుళం జిల్లా హిరమండలం మండల పరిధిలోని కూర్మ గ్రామంలో ప్రశాంతతకు భంగం వాటిల్లింది. ఆధ్యాత్మిక చింతనతో, ప్రకృతి ఒడిలో జీవనం సాగించే ఈ గ్రామంలోని ఇస్కాన్ రాధాకృష్ణ మందిరం కొన్నిరోజుల కిందట జరిగిన అగ్నిప్రమాదంలో పూర్తిగా కాలిపోయింది. ఇది ప్రమాదవశాత్తూ జరిగిందా లేక

వివరాలు 2లో..

# రైతులను రౌడీలుగా చూపిస్తూ కేసులా?

## చంద్రబాబుపై వైయస్ జగన్ ఫైర్

- రైతులను పరామర్శించడానికి వెళ్తే టీడీపీ వాళ్లను ఉసిగొల్పుతారా..?
- మా ప్రోగ్రాం డైవర్ట్ చేసేందుకు ఇలా చేయించడం దుర్మార్గం
- సోషల్ మీడియా వేదికగా మాజీ సీఎం జగన్ ఫైర్



పెన్ పవర్ డెస్క్: ప్రకాశం జిల్లా పొదిలి పర్యటనలో నిరసనల పేరిట ఉద్రిక్తతలకు కారణమైనవాళ్లను వదిలేసి.. అమాయక ప్రజలపై, రైతులపైనా కేసులు పెట్టడాన్ని వైయస్‌ఆర్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి( తీవ్రంగా ఖండించారు. రైతుల సమస్యను డైవర్ట్ చేయడానికి చంద్రబాబు సర్కార్ చేయిస్తున్న మరో దుర్మార్గమని ఎక్స్‌లో మండిపడ్డారాయన. చంద్రబాబు గారూ.. పొగాకు పంటకు కనీస మద్దతు ధరలు లభించక రైతులు అన్యాయానికి గురవుతుంటే, వారిని పరామర్శించి భరోసా ఇవ్వడానికి ప్రకాశం జిల్లా పొదిలి నేను వెళ్తే, ఆ కార్యక్రమాన్ని డైవర్ట్ చేయడానికి మీరు కుట్ర చేయడం భావ్యమా?. రైతులను పరామర్శించే ఈ కార్యక్రమానికి సంఘీభావంగా దాదాపు 40 వేలమంది రైతులు, ప్రజలు తరలివస్తే, మేం వెళ్తున్న మార్గంలో మీరు 40 మంది టీడీపీ కార్యకర్తలను పెట్టి, వారిని ఉసిగొల్పి, రాళ్లు విసిరి గలాటా చేయించారు. కాని ప్రజలు, రైతులు ఆ పన్నాగాన్ని అర్థం చేసుకుని అత్యంత సంయమనంతో వ్యవహరించారు.

వివరాలు 2లో..

### వైసీపీ ఆరోపణలు నిరూపిస్తే

## ఎమ్మెల్యే, మంత్రి పదవికి రాజీనామా చేస్తా

- తల్లికి వందనంపై వైసీపీ ఆరోపణలు
- రూ.13 వేలు ఇచ్చి మిగతా రూ.2 వేలు లోకేశ్ జేబులోకి వెళ్లాయని ఆరోపణ
- తీవ్రంగా స్పందించిన మంత్రి సవిత
- ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే వైసీపీ ఇలాంటి ఆరోపణలు చేస్తోందని ఫైర్

వివరాలు 2లో..



## పాములేరు వాగులో ఇద్దరు యువకులు గల్లంతు....

### ఎస్డీఆర్ఎఫ్ బృందాలు గాలింపు చర్యలు... మారేడుమిల్లి సీఐ గోపాలకృష్ణ....

**దేవీపట్నం/మారేడుమిల్లి,పెన్ పవర్,జూన్14:** అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి మండలం పాములేరు వాగులో శనివారం మధ్యాహ్నం ఇద్దరు యువకులు గల్లంతయ్యారు. విజయవాడకు చెందిన పదిమంది స్నేహితులతో మారేడుమిల్లి విహారయాత్రకు వచ్చి పాములేరు వాగులో స్నానం చేస్తుండగా సాదీష్(23),రవితేజ(30) గల్లంతు అయ్యారని మారేడుమిల్లి సీఐ గోపాలకృష్ణ తెలిపారు.తోటి స్నేహితులు వారిని రక్షించేందుకు ప్రయత్నించి విఫలం అయ్యారని పేర్కొన్నారు.ఎస్డీఆర్ఎఫ్ బృందాలు,సహకారంతో మారేడుమిల్లి పోలీసులు,గాలింపు చర్యలు చేపట్టామని సీఐ అన్నారు.



## పారిశుద్ధ్య కార్మికుడిగా మారిన మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి!



- మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పారిశుద్ధ్య కార్మికుడి అవతారం
- మున్సిపల్ ఆఫీస్ నుంచి గాంధీనగర్‌కు స్వయంగా చెత్త వాహనం డ్రైవింగ్
- ఇంటింటికీ తిరుగుతూ పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పన
- పారిశుద్ధ్య కార్మికుల పనితీరును నేరుగా పరిశీలించిన ఎమ్మెల్యే

పెన్ పవర్ డెస్క్:నల్గొండ జిల్లా మిర్యాలగూడలో స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పారిశుద్ధ్య కార్మికుడిగా మారి అందరినీ ఆశ్చర్యపరిచారు. పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణను మెరుగుపరిచే దిశగా ఆయన ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. శనివారం ఉదయం మున్సిపల్

వివరాలు 2లో..

## జగన్ పర్యటనలో రాళ్ల దాడి...

### వైసీపీ ఎమ్మెల్యే బూచేపల్లికి నోటీసులు, మరో 15 మంది అరెస్ట్

- ఈ నెల 11న పొదిలిలో పర్యటించిన జగన్
- వైసీపీ కార్యకర్తలు రాళ్లు, చెప్పులతో దాడికి పాల్పడినట్టు ఆరోపణలు
- ఎమ్మెల్యే బూచేపల్లికి పోలీసుల నోటీసులు, కొనసాగుతున్న అరెస్టులు

పెన్ పవర్ డెస్క్: ప్రకాశం జిల్లా పొదిలిలో వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ పర్యటన సందర్భంగా జరిగిన హింసాత్మక ఘటనలకు సంబంధించి దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డికి పోలీసులు నోటీసులు జారీ చేశారు. అంతేకాకుండా, మరో 15 మంది వైసీపీ కార్యకర్తలను అరెస్ట్ చేశారు.

వివరాలు 2లో..



## విమానయాన శాఖ మంత్రిగా రామ్మోహన్ నాయుడు సమర్థుడు కాదు..

### మోదీకి లేఖ రాసిన కేఏ పాల్

- అహ్మదాబాద్ లో ఘోర విమాన ప్రమాదం
- కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడిపై కేఏ పాల్ కీలక వ్యాఖ్యలు
- పౌర విమానయాన శాఖకు రామ్మోహన్ నాయుడు తగరని పాల్ అభిప్రాయం
- మంత్రి ఉత్సాహవంతుడే అయినా, అనుభవం, పరిణతి లేవని వ్యాఖ్య
- సున్నితమైన, సాంకేతిక శాఖ నిర్వహణ కష్టమని పేర్కొన్న పాల్
- ఆ శాఖను రామ్మోహన్ నుంచి వెనక్కి తీసుకోవాలని ప్రధాని మోదీకి సూచన

వివరాలు 2లో..



## ఎడిటర్ వ్యూ

# రాజధాని ఏంటంటే?

వైసీపీ అధినేత జగన్ తన నిర్ణయాన్ని మార్చుకుంటారా? అంటే లేదనే తెలుస్తుంది. రాష్ట్రం మరోసారి విభజన కాకుండా ఉండాలంటే మూడు రాజధానులు అవసరమని ఇప్పటికీ జగన్ నమ్ముతున్నారు. గత ఎన్నికలకు మూడు రాజధానుల నినాదంతోనే వైఎస్ జగన్ వెళ్లారు. అయితే మూడు ప్రాంతాల ప్రజలు జగన్ పార్టీని ఆదరించలేదు. దీంతో రాజధాని అమరావతి అంశం మూడు ప్రాంతాల్లో పనిచేసిందని వైసీపీ నేతలు కూడా నమ్ముతున్నారు. ముఖ్యంగా కృష్ణా, గుంటూరు, పశ్చిమ గోదావరి, ప్రకాశం జిల్లాలకు చెందిన వైసీపీ నేతలు అమరావతిని రాజధానిగా కొనసాగిస్తే గెలిచే వారమని చెబుతున్నారు. మాజీ మంత్రి జోగి రమేష్ వంటి వారయితే మూడు రాజధానుల కథ ముగిసిందన్నట్లుగా మాట్లాడారు.

**అదే ప్రధాన కారణమయితే...**

అయితే గత ఎన్నికల్లో వైసీపీ దారుణంగా దెబ్బతినడానికి అమరావతి కారణం కాదని జగన్ అభిప్రాయపడుతున్నట్లు సమాచారం. అమరావతి రాజధాని అంశమే ప్రధానంగా మారితే ఇటు రాయలసీమ, అటు ఉత్తరాంధ్రలో ఎందుకు ఊడ్చుకుపోతామని ఎదురు ప్రశ్నిస్తున్నారట. అసలు గత ఎన్నికలలో ఓటమికి అమరావతి కారణం మాత్రం కాదని, ఓట్ల శాతం ఒక్కసారిగా పెరగడంతో పాటు ఈవీఎంల వల్లనేనని జగన్ ఇప్పటికీ అభిప్రాయపడుతున్నారని తెలిసింది. చంద్రబాబు నాయుడు కేవలం అమరావతి రాజధానికి మాత్రమే నిధులు ఖర్చు చేయడంతో పాటు సంక్షేమ పథకాలను కూడా అమలు చేయకపోవడం, ఇచ్చిన హామీలు కూడా అందచేయకపోవడం తమకు కలసి వస్తుందని అంటున్నారట.

**వేల కోట్లు పోసి...**

రాజధానిలో వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడమే కాకుండా, అక్కడ దశల వారీగా అభివృద్ధి చేయాల్సిన సమయంలో ఒక్కసారి అప్పులు చేసి నిధులు కుమ్మరించడాన్ని కూడా ఇతర ప్రాంతాల ప్రజలు తప్పుపడుతున్నారని జగన్ సీనియర్ నేతల వద్ద వ్యాఖ్యానించినట్లు తెలిసింది. అందుకే వెన్నుపోటు దినం పిలుపు నిస్తే రాష్ట్రం నలుమూలల ఉత్తరాంధ్ర, రాయలసీమలోని అన్ని ప్రాంతాల్లో కార్యకర్తలు, ప్రజలు వెల్లువెత్తడానికి కూడా కారణం ప్రభుత్వం పెల్లుబుకుతున్న అసంతృప్తి మాత్రమేనని అంటున్నారట. వచ్చే ఎన్నికల్లో కూడా అమరావతి రాజధాని అని మ్యానిఫేస్టోలో పెట్టే అవకాశం మాత్రం కనిపించడం లేదు. అయితే అదే సమయంలో రాజధాని ప్రస్తావన లేకుండానే ఎన్నికలకు వెళ్లడం మంచిదన్న అభిప్రాయంలో ఉన్నారని తెలిసింది.

**మం నలభై వేల ఎకరాలను...**

రాజధాని అమరావతి నిర్మాణ పనులు ఎన్ని నిధులు వెచ్చించినా నాలుగేళ్లలో పనులు పూర్తి కావని, అయితే కొన్ని కీలక సంస్థలను మాత్రం ఇతర ప్రాంతాలకు తరలించడంతో పాటు రాజధానికి మరో నలభై వేల ఎకరాలను సేకరించడం కూడా అనవసరమన్న అభిప్రాయంలో వైఎస్ జగన్ ఉన్నారని చెబుతున్నారు. రాజధాని అంశంపై ఎవరూ మాట్లాడవద్దని కూడా సీనియర్ నేతలకు జగన్ సూచించినట్లు తెలిసింది. దీనిపై పార్టీ స్టాండ్ తాను మాత్రమే ప్రకటిస్తానని, అది అందరికీ ఆమోదయోగ్యంగానే ఉంటుందని చెబుతున్నారు. అంతే తప్ప ఇప్పుడు ప్రచారం జరుగుతున్నట్లు మూడు రాజధానుల నుంచి వెనక్కు మళ్లారని మాత్రం అనుకోవద్దని కూడా జగన్ చెబుతుండటం విశేషం.

### నా తండ్రి ఇలాగే మరణించారు..

# వారి బాధను అర్థం చేసుకోగలను

- మొదటి పేజీ తరువాయి

పౌర విమానయాన శాఖ అత్యంత తీవ్రంగా పరిగణిస్తోందని ఆయన స్పష్టం చేశారు. ఈ దుర్ఘటనపై శనివారం ఆయన ఢిల్లీలో ఉన్నతాధికారులతో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, ప్రమాదం జరిగిన వెంటనే సహాయక చర్యలు ముమ్మరంగా చేపట్టామని, గుజరాత్ ప్రభుత్వం, పౌర విమానయాన శాఖ సమన్వయంతో పనిచేశాయని తెలిపారు. "ఘటన జరిగిన వెంటనే మంటలను అదుపులోకి తెచ్చి, మృతదేహాలను తరలించాం. ఈ దుర్ఘటనపై తక్షణమే దర్యాప్తునకు ఐదుగురు సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేశాం. అవసరమైతే ఈ కమిటీలో మరికొంత మంది సభ్యులను కూడా చేర్చుతాం" అని వివరించారు. శుక్రవారం సాయంత్రం ఘటనా స్థలంలో విమాన బ్లాక్‌బాక్స్ లభ్యమైందని, దానిని విశ్లేషించిన తర్వాత ప్రమాదానికి గల కారణాలపై పూర్తి స్పష్టత వస్తుందని ఆయన తెలిపారు. "బ్లాక్ బాక్స్‌లో ఏముందో తెలుసుకోవడానికి ఎదురుచూస్తున్నాం" అని పేర్కొన్నారు. దర్యాప్తు ప్రక్రియ గురించి వివరిస్తూ, "హోంశాఖ సెక్రెటరీ ఆధ్వర్యంలో మరో ప్రత్యేక కమిటీని కూడా ఏర్పాటు చేశాం. ఇందులో వివిధ రంగాలకు చెందిన నిపుణులు, ప్రత్యేక అధికారులు సభ్యులుగా ఉంటారు. సంపూర్ణ దర్యాప్తు జరిపేందుకు ఈ కమిటీ దోహదపడుతుంది. నిపుణుల విచారణ పూర్తయిన తర్వాత, తగిన సమయంలో మీడియాకు అన్ని వివరాలు వెల్లడిస్తాం. రెండు నెలల్లోగా విచారణ పూర్తవుతుందని ఆశిస్తున్నాం. అంతేకాకుండా, బోయింగ్ 787 సిరీస్ విమానాలను తరచూ తనిఖీలు చేయాలని ఆదేశాలు జారీ చేశాం" అని రామ్మోహన్ నాయుడు తెలిపారు.

# పారిశుద్ధ్య కార్మికుడిగా మారిన మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి!

- మొదటి పేజీ తరువాయి

కార్యాలయం నుంచి గాంధీనగర్ వరకు చెత్త సేకరణ వాహనాన్ని ఆయనే స్వయంగా నడుపుకుంటూ వెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కాలినడకన ఇంటింటికీ తిరుగుతూ పారిశుద్ధ్యం యొక్క ప్రాముఖ్యతను స్థానికులకు తెలియజేశారు. ప్రజల నుంచి చెత్తను సేకరించారు. అంతకుముందు, పారిశుద్ధ్య కార్మికులు ఎలా పనిచేస్తున్నారో తెలుసుకునేందుకు వారి పనితీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో సిబ్బంది ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా కఠిన చర్యలు తప్పవని ఎమ్మెల్యే హెచ్చరించారు. మిర్యాలగూడను ఒక పరిశుభ్రమైన పట్టణంగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. పారిశుద్ధ్య నిర్వహణలో ప్రజలు కూడా భాగస్వాములు కావాలని, తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఆయన కోరారు.

# ఆపరేషన్ సిందూర్ అనంతరం తొలిసారి విదేశీ పర్యటనకు వెళుతున్న ప్రధాని మోదీ

దేశంలో ఇటీవల చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' విజయవంతం కావడం తెలిసిందే. ఈ కీలక పరిణామం అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన తొలి విదేశీ పర్యటనకు శ్రీకారం చుట్టారు. జూన్ 15 నుంచి 19వ తేదీ వరకు ఆయన సైప్రస్, కెనడా, క్రొయేషియా దేశాల్లో పర్యటించనున్నారు. 'ఆపరేషన్ సిందూర్' ఇచ్చిన నూతనోత్సాహంతో ప్రధాని చేపడుతున్న ఈ యాత్ర, అంతర్జాతీయంగా భారత్ ప్రాముఖ్యతను మరింత పెంచుతుందని దౌత్య వర్గాలు భావిస్తున్నాయి. ఈ పర్యటన వివరాలను విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఎంఈఏ) శనివారం అధికారికంగా ప్రకటించింది.

**సైప్రస్ పర్యటన**

పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ తొలుత జూన్ 15, 16 తేదీలలో సైప్రస్‌లో ఉంటారు. ఆ దేశ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలిడెస్ ప్రత్యేక ఆహ్వానం మేరకు ఈ పర్యటన ఖరారైంది. విశేషమేమిటంటే, రెండు దశాబ్దాల తర్వాత ఒక భారత ప్రధాని సైప్రస్‌ను సందర్శించడం ఇదే మొదటిసారి. నికోసియాలో అధ్యక్షుడు క్రిస్టోడౌలిడెస్‌తో ప్రధాని మోదీ ఉన్నత స్థాయి చర్చలు జరుపుతారు. అనంతరం లిమాసోల్‌లో ప్రముఖ పారిశ్రామికవేత్తలతో సమావేశం కానున్నారు. ఈ భేటీలు మధ్యధరా ప్రాంతం మరియు యూరోపియన్ యూనియన్‌తో భారతదేశపు వ్యూహాత్మక బంధాలను కొత్త శిఖరాలకు చేర్చుతాయని ఆశిస్తున్నారు.

**కెనడాలో జీ-7 సదస్సు**

ఆ తర్వాత, జూన్ 16, 17 తేదీల్లో కెనడాలోని కాననాస్కిస్‌లో జరిగే ప్రతిష్ఠాత్మక జీ-7 శిఖరాగ్ర సదస్సులో ప్రధాని మోదీ పాల్గొంటారు. కెనడా ప్రధాని మార్క్ కార్నీ ఆహ్వానం మేరకు ఆయన ఈ సదస్సుకు హాజరవుతున్నారు. ప్రధాని మోదీ జీ-7 సదస్సులో పాలుపంచుకోవడం ఇది వరుసగా ఆరోసారి కావడం గమనార్హం. ఈ వేదికపై ఇంధన భద్రత, ఆధునిక సాంకేతికత, కృత్రిమ మేధ (ఏఐ)- ఇంధన రంగాల అనుసంధానం, క్వాంటం టెక్నాలజీ వంటి కీలక అంశాలపై ప్రధాని తన అభిప్రాయాలను పంచుకుంటారు. పలు దేశాధినేతలతో ద్వైపాక్షిక సమావేశాలు కూడా నిర్వహించనున్నారు.

**చారిత్రక క్రొయేషియా పర్యటన**

ఈ విదేశీ పర్యటన చివరి అంకంలో, జూన్ 18న ప్రధాని మోదీ క్రొయేషియాను సందర్శిస్తారు.

క్రొయేషియా ప్రధాని ఆండ్రెజ్ ప్లెన్కోవిక్ ఆహ్వానం మేరకు ఈ పర్యటన జరగనుంది. ఒక భారత ప్రధాని క్రొయేషియాలో పర్యటించడం ఇదే ప్రప్రథమం కావడంతో దీనికి చారిత్రక ప్రాధాన్యత ఏర్పడింది. భారత్-క్రొయేషియా సంబంధాలలో ఇదొక సువర్ణాధ్యాయమని విదేశీ వ్యవహారాల శాఖ అభివర్ణించింది. ఈ పర్యటన ద్వారా యూరోపియన్ యూనియన్‌లోని ముఖ్య దేశాలతో భారత్ సంబంధాలు మరింత పటిష్టం అవుతాయని విశ్లేషకులు భావిస్తున్నారు.

# ఇజ్రాయెల్- ఇరాన్ ఉద్రిక్తతలు

పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలు ప్రపంచ ఇంధన మార్కెట్లను కుదిపేశాయి. ఇరాన్‌లోని అణు కేంద్రాలపై ఇజ్రాయెల్ వైమానిక దాడులు చేయడంతో ముడి చమురు ధరలు అమాంతం పెరిగాయి. కీలకమైన పశ్చిమాసియా ప్రాంతం నుంచి చమురు సరఫరాకు అంతరాయం కలుగుతుందన్న ఆందోళనలతో, బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధర శనివారం బ్యారెల్‌కు 6 డాలర్లకు పైగా పెరిగి, ఐదు నెలల గరిష్ఠ స్థాయి 78 డాలర్లకు చేరింది. ఇరాన్ కూడా టెల్ అవీవ్‌పై దాడులకు దిగడంతో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. ఈ పరిణామాల వల్ల ఇంధన వ్యయాలు పెరిగి, రవాణా ఖర్చులు కూడా అధికమవుతాయి. ప్రపంచ వాణిజ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుందన్న భయాలతో అమెరికా స్టాక్ మార్కెట్లు కూడా పతనమయ్యాయి. ఎస్ పీ గ్లోబల్ కమోడిటీ ఇన్‌సైట్స్ విశ్లేషకుల ప్రకారం, ఈ దాడులు సమీప భవిష్యత్తులో చమురు, గ్యాస్ ధరల పెరుగుదలకు దోహదపడినప్పటికీ, చమురు ఎగుమతులపై ప్రత్యక్ష ప్రభావం పడితే తప్ప ఈ ధరల ఒత్తిడి నిలకడగా ఉండకపోవచ్చు. "గతంలో ఇరాన్, ఇజ్రాయెల్ పరస్పరం దాడులు చేసుకున్నప్పుడు కూడా ధరలు పెరిగాయి, కానీ పరిస్థితి అదుపులోకి వచ్చి, చమురు సరఫరాపై ప్రభావం లేదని తేలగానే తగ్గాయి" అని ఎస్ పీ గ్లోబల్ కమోడిటీ ఇన్‌సైట్స్ స్వల్పకాలిక చమురు విశ్లేషణ విభాగం హెడ్ రిచర్డ్ జోస్విక్ ఏఎన్ఐ వార్తా సంస్థకు తెలిపారు. భారత్ నేరుగా ఇరాన్ నుంచి పెద్ద మొత్తంలో చమురును దిగుమతి చేసుకోకపోయినప్పటికీ, తన అవసరాల్లో దాదాపు 80 శాతం దిగుమతులపైనే ఆధారపడుతుంది. ఇరాన్, అరేబియా ద్వీపకల్పం మధ్య ఉన్న స్ట్రెయిట్ ఆఫ్ హోర్ముజ్, ప్రపంచ ఎల్ఎన్‌జి వాణిజ్యంలో దాదాపు 20 శాతం, గణనీయమైన ముడి చమురు ఎగుమతులకు కీలక మార్గం. ఈ మార్గంలో ఏదైనా అంతరాయం ఏర్పడితే, భారత్‌కు ప్రధాన సరఫరాదారులైన ఇరాక్, సౌదీ అరేబియా, యూఏఈల నుంచి చమురు రవాణాకు ఆటంకం కలగవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు.

ఇది భారత ఎగుమతులపై కూడా సమయం, వ్యయాల పరంగా ప్రభావం చూపుతుందని వారు హెచ్చరిస్తున్నారు. గతంలో ఈ కీలక మార్గాన్ని అడ్డుకుంటామని ఇరాన్ హెచ్చరించిన సందర్భాలున్నాయి. అయితే, ఒపెక్ ప్లస్ దేశాలు జూలైలో ఊహించిన దానికంటే అధిక ఉత్పత్తి పెంపును ప్రకటించడంతో, ప్రాథమికంగా చమురు మార్కెట్లు బాగానే సరఫరా అవుతున్నాయని, ఇరాన్ సరఫరా కోతలను కూడా సర్దుబాటు చేయవచ్చని ఎంకే గ్లోబల్ అనే ఆర్థిక సేవల సంస్థ నివేదిక పేర్కొంది. ప్రస్తుతానికి, మార్కెట్లు అప్రమత్తంగా ఉన్నాయి.

# కూర్మ గ్రామంలో అగ్ని ప్రమాదం దురదృష్టకరం

- మొదటి పేజీ తరువాయి

ఎవరైనా దుండగులు ఉద్దేశపూర్వకంగా నిప్పుపెట్టారా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. గతంలో కూడా ఇలాంటి దుశ్చర్యలు జరిగాయని మందిర నిర్వాహకుల్లో ఒకరైన ప్రభుదాస్ పోలీసులకు వివరించారు. ఈ ఘటనపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నేడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కూర్మ గ్రామంలో అగ్ని ప్రమాదం దురదృష్టకరం అని పేర్కొన్నారు. సమగ్ర దర్యాప్తు జరిపి, నిజానిజాలు నిగ్గు తేల్చాలని పోలీసు యంత్రాంగాన్ని ఆదేశించారు. ఈ మేరకు ఓ ప్రకటన చేశారు.

"ఆధునిక హంగులు లేకుండా అధ్యాత్మిక చింతనతో జీవించేలా తీర్చిదిద్దుకున్న కూర్మ గ్రామం అగ్నికి ఆహుతి కావడం దురదృష్టకరం. శ్రీకాకుళం జిల్లా హిరమండలం సమీపంలోని కూర్మ గ్రామంలో చోటు చేసుకున్న అగ్ని ప్రమాదంపై పోలీసులు లోతుగా విచారణ చేయాలని సంబంధిత యంత్రాంగానికి సూచనలు చేశాను. ఈ ఘటనపై అనుమానాలు వ్యక్తమవుతున్న తరుణంలో ఆ కోణంలోనూ దర్యాప్తు చేపట్టాలి. కూర్మ గ్రామంలో ప్రస్తుత పరిస్థితిపై

జిల్లా అధికారులతో మాట్లాడి, వారికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తాము. సనాతన ధార్మిక జీవనం కోసం ఇస్కాన్ ఆధ్వర్యంలో ఈ గ్రామం ఏర్పాటైంది. కూర్మ గ్రామవాసులు యాంత్రిక జీవన విధానాలకు భిన్నంగా మట్టి ఇళ్ళల్లో ఉంటూ ప్రకృతి వ్యవసాయం చేసుకొంటూ జీవిస్తున్నారు. వేద విద్యను అభ్యసించే చిన్నారులు సంస్కృతం, తెలుగు, హిందీ, ఆంగ్లం అనర్గళంగా మాట్లాడుతూ ఉంటారు. వర్తమాన కాలంలో విశిష్టంగా ఉన్న ఈ గ్రామం పునరుద్ధరణపై దృష్టి సారించాలి" అని పవన్ స్పష్టం చేశారు.

# జగన్ పర్యటనలో రాళ్ల దాడి...

- మొదటి పేజీ తరువాయి

ఈనెల 11వ తేదీన మాజీ జగన్ పొదిలి పర్యటనకు వచ్చినప్పుడు శాంతిభద్రతలకు తీవ్ర విఘాతం కలిగిందని పోలీసులు గుర్తించారు. వైసీపీ కార్యకర్తలు రాళ్లు, చెప్పులతో దాడికి పాల్పడినట్టు ఆరోపణలు వచ్చాయి. జగన్ పర్యటన రోజున వైసీపీ కార్యకర్తలు బారికేడ్లను తొలగించి బలవంతంగా తోసుకుని వచ్చారని పొదిలి సీఐ టి.వెంకటేశ్వర్లు తెలిపారు. దీనిపై ఎమ్మెల్యే బూచేపల్లికి నోటీసులు ఇచ్చామని వెల్లడించారు.

నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేటు వాహనాలు హెలీప్యాడ్ వరకు వచ్చాయని, పట్టణంలో శాంతియుతంగా ఉన్న ఇతర పార్టీల కార్యకర్తలపై వైసీపీ శ్రేణులు దాడికి ప్రయత్నించి చెప్పులు, రాళ్లు విసిరారని నోటీసులో పేర్కొన్నట్టు వివరించారు. ఈ దాడుల్లో పోలీసులు కూడా గాయపడ్డారని, వారి విధులకు ఆటంకం కలిగించారని తెలిపారు. పొగాకు బోర్డు కార్యాలయంలోకి కూడా కార్యకర్తలు చొరబడి బేళ్లను తొక్కి ఆస్తినష్టం చేశారని ఆరోపించారు. జరిగిన ఘటనలకు బాధ్యత వహించాల్సిన స్థాయిలో ఉన్నందున, మీపై ఎందుకు చర్యలు తీసుకోకూడదో వివరణ ఇవ్వాలని ఎమ్మెల్యేను నోటీసు ద్వారా కోరినట్లు సీఐ వివరించారు.

**అరెస్టుల పర్వం**

మరోవైపు, ఈ ఘటనకు సంబంధించి అరెస్టుల పర్వం కొనసాగుతోంది. శుక్రవారం 9 మందిని అరెస్ట్ చేసిన పోలీసులు, శనివారం మరో 15 మందిని అరెస్ట్ చేశారు. దీంతో ఈ కేసులో అరెస్టయిన వారి సంఖ్య 24కు చేరింది. మరికొందరు నిందితులు పరారీలో ఉన్నారని, వారి కోసం గాలిస్తున్నామని పోలీసులు తెలిపారు.

# అందుకే జగన్ అంటే నమ్మకం... బాబు అంటే మోసం అని ప్రజలు అనుకుంటున్నారు

- మొదటి పేజీ తరువాయి

ముందు ఇచ్చిన హామీలకు, అధికారంలోకి వచ్చాక అమలు చేస్తున్న తీరుకు పొంతన లేదని ఆమె విమర్శించారు. సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నామని, వాటి గురించి ప్రశ్నిస్తే నాలుక మందమని అనుకోవాల్సి వస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు ఇటీవల చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ రోజా ఘాటుగా స్పందించారు. "చంద్రబాబు గారిని సూటిగా ప్రశ్నిస్తున్నా. ప్రతి విద్యార్థి తల్లికి 'తల్లికి వందనం' పథకం కింద రూ.15 వేలు చొప్పున ఇస్తామని హామీ ఇచ్చారు. కానీ, ఇప్పుడు అడ్డగోలు షరతులు విధిస్తూ కొందరికే ఈ పథకాన్ని పరిమితం చేశారు. తల్లులను మోసం చేసిన మిమ్మల్ని ఏమనాలి బాబు గారూ?" అంటూ రోజా నిలదీశారు. ఎన్నికల్లో రాజకీయ ప్రయోజనాల కోసం ఆచరణ సాధ్యం కాని హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కో పథకాన్ని నీరుగార్చడం చంద్రబాబు ప్రభుత్వానికి అలవాటుగా మారిందని ఆమె ఆరోపించారు. సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటూనే, మరోవైపు షరతులతో వాటికి కోతలు విధిస్తున్నారనేది వాస్తవం కాదా? అని ఆమె ప్రశ్నించారు. ముఖ్యంగా 'తల్లికి వందనం' పథకం విషయంలో కేంద్రీయ విద్యాలయాల్లో చదువుతున్న విద్యార్థుల తల్లులను పూర్తిగా అనర్హులుగా చేయడం దారుణమని రోజా అన్నారు. "గతంలో జగనన్న హయాంలో కేంద్రీయ విద్యాలయాల్లో చదువుతున్న ప్రతి విద్యార్థి తల్లికి 'అమ్మ ఒడి' పథకం ద్వారా లబ్ధి చేకూర్చాం. ఆ వివరాలు ప్రభుత్వం దగ్గర అధికారికంగా ఉన్నాయి. కానీ, ఇప్పుడు పథకాన్ని ఎగ్గొట్టే కుట్రతో యూడైస్ ప్లస్ (%ఖణ×ాజు ్రాశ్రీబం%) నుంచి కేవీ సంస్థలను కట్ చేసినట్టు తెలుస్తోంది. దీనివల్ల తాము తల్లికి వందనం పథకానికి దూరమవుతున్నామని తల్లులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు" అని రోజా తెలిపారు. పేరుకు అందరికీ పథకాన్ని అమలు చేస్తున్నట్లు చెబుతూ, మరోవైపు ఇలా లబ్ధిదారులను తగ్గించడం ప్రభుత్వ మోసపూరిత వైఖరికి నిదర్శనమని ఆమె విమర్శించారు. ఇలాంటి చర్యల వల్ల కూటమి ప్రభుత్వం భవిష్యత్తులో ఇంకెన్ని కోతలు విధిస్తుందోననే ఆందోళన ప్రజల్లో ఉందని రోజా వ్యాఖ్యానించారు. "అందుకే జగన్ అంటే నమ్మకం, బాబు అంటే మోసం అని ప్రజలు అనుకుంటున్నారు" అని పేర్కొన్నారు. ఈ మేరకు రోజా ట్వీట్ చేశారు.

# రైతులను రౌడీలుగా చూపిస్తూ కేసులా?

- మొదటి పేజీ తరువాయి

హింసను సృష్టించడానికి మీరు పంపిన ఆ 40 మంది చేసిన దుశ్చర్యలపైన.. అక్కడున్న 40 వేల మంది ప్రజలు, రైతులు ప్రతిస్పందించి ఉంటే ఏం జరిగి ఉండేది?. రైతుల సమస్యలపై గొంతెత్తితే దాన్ని డైవర్ట్ చేయడానికి మీరు ఇలా చేయించడం దుర్మార్గం కాదా?.. పైగా ఉల్టా రాళ్లు మీవాళ్లు విసిరితే, మీరు ఉసిగొల్పిన మీ కార్యకర్తలు గొడవలు చేసే ప్రయత్నం చేస్తే, అన్యాయంగా రైతులపై, ప్రజలపై కేసులు పెడతారా?. ఆ కార్యక్రమానికి వచ్చిన రైతులను, ప్రజలను రౌడీలుగా అభివర్ణించడం మీ దిగజారుడుతనం కాదా చంద్రబాబు గారూ?. రోమ్ చక్రవర్తి ఫిడేలు వాయించినట్టుగా%%, రైతుల సమస్యలను పట్టించుకోకుండా, తిరిగి వారిపైనే ఎదురు కేసులు పెట్టడం మీకు మాత్రమే చెల్లుతుంది" అని వైయస్ జగన్ తన పోస్టులో పేర్కొన్నారు.

# విమానయాన శాఖ మంత్రిగా రామ్మోహన్ నాయుడు సమర్థుడు కాదు..

అహ్మదాబాద్ లో సంభవించిన ఘోర విమాన ప్రమాదం నేపథ్యంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడిపై ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎంతో క్లిష్టమైన పౌర విమానయాన శాఖను నిర్వహించేందుకు రామ్మోహన్ నాయుడు సమర్థుడు కాదని, ఆయనకు తగినంత అనుభవం లేదని పాల్ అభిప్రాయపడ్డారు. ఈ మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఆయన ఒక సూచన చేశారు. పౌర విమానయాన శాఖ ఎంతో క్లిష్టమైనదని, దానిని నిర్వహించడానికి అపారమైన నైపుణ్యం, పరిణతి, అనుభవం అవసరమని కేఏ పాల్ అన్నారు. 37 ఏళ్ల రామ్మోహన్ నాయుడు ఉత్సాహవంతుడు, చిత్తశుద్ధి కలిగిన వ్యక్తి అయినప్పటికీ, ఈ కీలక శాఖను నడిపించడానికి అవసరమైన సామర్థ్యం ఆయనకు ఇంకా రాలేదని పాల్ పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఇంతటి సున్నితమైన, సాంకేతికంగా అత్యంత కీలకమైన శాఖ బాధ్యతల నుంచి రామ్మోహన్ నాయుడిని తప్పించాలని ఆయన ప్రధానమంత్రికి సూచించారు.

విమానయాన రంగం అనేక సవాళ్లతో కూడుకున్నదని, దానికి తగిన అనుభవజ్ఞులను మంత్రిగా నియమించాల్సిన అవసరం ఉందని పాల్ పరోక్షంగా తెలిపారు.

### వైసీపీ ఆరోపణలు నిరూపిస్తే

# ఎమ్మెల్యే, మంత్రి పదవికి రాజీనామా చేస్తా

తల్లికి వందనం పథకంపై వైసీపీ చేస్తున్న ఆరోపణలను నిరూపిస్తే తాను ఎమ్మెల్యే, మంత్రి పదవులకు రాజీనామా చేస్తానని, ఒకవేళ నిరూపించలేకపోతే పులివెందుల ఎమ్మెల్యే పదవికి జగన్ రాజీనామా చేయగలరా? అని బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత సవాల్ విసిరారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. 'తల్లికి వందనం' పథకం కింద కేటాయించిన నిధులలో రూ.2 వేలు నారా లోకేశ్ జేబుల్లోకి వెళ్లాయని వైసీపీ నేతలు చేస్తున్న ఆరోపణలపై మంత్రి సవిత ఘాటుగా స్పందించారు. ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే వైసీపీ ఇలాంటి ఆరోపణలు చేస్తోందని, కానీ ప్రజలు ఇప్పటికే వారిని పక్కనపెట్టారని, ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వకపోవడమే దీనికి నిదర్శనమని అన్నారు.

**'తల్లికి వందనం'తో తల్లుల ఖాతాల్లోకి నేరుగా నిధులు**

ఎన్డీయే ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అంతమందికీ 'తల్లికి వందనం' పథకాన్ని అమలు చేసి మాట నిలబెట్టుకున్నారని సవిత తెలిపారు. ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 67 లక్షల 27 వేల 164 మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో నేరుగా రూ.8,745 కోట్లు జమ చేశామని, దీంతో తల్లిదండ్రులు, పిల్లలు సంతోషంగా ఉన్నారని వివరించారు.

ఒక్కో విద్యార్థికి రూ.15 వేలు ఇస్తుండగా, అందులో రూ.2 వేలు పాఠశాల అభివృద్ధికి, మిగిలిన రూ.13 వేలు తల్లుల ఖాతాల్లో జమ చేస్తున్నట్లు స్పష్టం చేశారు. "ఇంట్లో ఒకరుంటే రూ.13 వేలు, ఇద్దరుంటే రూ.26 వేలు, ముగ్గురుంటే రూ.39 వేలు, నలుగురుంటే రూ.52 వేలు, ఐదుగురుంటే రూ.65 వేలు అందజేశాం. ఒక కుటుంబంలోని ముగ్గురు ఆడబిడ్డలకు ఈ పథకం అందడంతో వారు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు" అని మంత్రి పేర్కొన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులు తీరుస్తూ కూడా ఈ పథకాన్ని అమలు చేయడం గొప్ప విషయమని, ఇందులో చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్ ల కృషి ఎనలేనిదని ప్రశంసించారు.

గత వైసీపీ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అంతమందికీ అమ్మఒడి ఇస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చాక మాట మార్చి ఒకరికే పరిమితం చేసిందని మంత్రి సవిత ఆరోపించారు. "జగన్ గారు ఎన్నికల ముందు 'నా చెల్లెమ్మలు, నా ఆడపడుచులు, వారి బిడ్డలకు నేను మేనమామ' అని చెప్పుకున్నారు. అధికారంలోకి వచ్చాక కంసమామగా మారారు. 2022-23లో కేవలం 42 లక్షల 61 వేల మందికే రూ.5,500 కోట్లు ఇచ్చారు. మేము అదనంగా దాదాపు 25 లక్షల మందికి లబ్ధి చేకూర్చాం" అని సవిత వివరించారు.



## సంక్షేమానికి సరికొత్త నిర్వచనం

# తల్లికి వందనం

పాలన అంటే బటన్ నొక్కడం కాదు... భవిష్యత్తు నిర్మాణం అనే విధంగా కూటమి పాలన

మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

**32 మంది లబ్ధిదారులకు రూ. 18 లక్షల విలువైన సీఎం. ఆర్ చెక్కులు అందజేసిన మంత్రి డోలా**

**కొండపి నియోజకవర్గంలో రూ.12 కోట్ల విలువైన సీఎం.ఆర్. ఎఫ్ చెక్కులు పంపిణీ**

**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జూన్ 14**



అమ్మఒడికి కోతలు పెట్టి తల్లుల్ని మోసం చేసిన జగన్ కి తల్లికి వందనంపై మాట్లాడే అర్హత ఉందా? అని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి జగన్ ని నిలదీశారు. శనివారం నాడు ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం తూర్పునాయుడుపాలెం లోని క్యాంప్ కార్యాలయంలో 32 మంది లబ్ధిదారులకు రూ. 18 లక్షల విలువైన సీఎం.ఆర్. ఎఫ్ చెక్కులు మంత్రి అందజేశారు. ఇప్పటి వరకు కొండపి నియోజకవర్గంలో రూ.12 కోట్ల విలువైన సీఎం.ఆర్. ఎఫ్ చెక్కులు పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ... సంక్షేమానికి సరికొత్త నిర్వచనం తల్లికి వందనం అని అన్నారు. నాడు..నాన్నకు ఇంథనం పేరుతో నాసిరకం మద్యంతో జగన్ పేదల నుంచి వేల కోట్లు దోచుకున్నారని విమర్శించారు. నేడు తల్లికి వందనం పేరుతో చంద్రబాబు నాయుడు నేడు 67.27 లక్షల మంది తల్లుల ఖాతాల్లో రూ.10వేల కోట్లు జమ చేశారని, గతంలో కంటే 24.5లక్షల మంది తల్లులకు అదనంగా తల్లికి వందనం. వైసీపీకి మహిళలు ఓటెయ్యలేదని జగన్ వారిపై కక్ష పెంచుకున్నారని, అందుకే మా పాలనలో మహిళలు సంతోషంగా ఉంటే జగన్ ఓర్వలేక పోతున్నారని పేర్కొన్నారు. పాలన అంటే బటన్ కాదు... భవిష్యత్తు నిర్మాణం అనే విధంగా కూటమి పాలన సాగుతోందని మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజ నేయస్వామి అన్నారు.

# పెన్ పవర్ ప్రకాశం

### ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ

# తల్లికి వందనం పథకం

**తల్లుల ఖాతాల్లో నేరుగా రూ.8,745 కోట్లు జమ**

**పాఠశాల అభివృద్ధికి అదనంగా రూ.1,346 కోట్లు కేటాయింపు**

**గత ప్రభుత్వం కంటే అదనంగా రూ.3,205 కోట్లు కేటాయించిన కూటమి ప్రభుత్వం**

**తల్లిదండ్రుల్లో ఆనందం, ఉత్సాహం - సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ కు కృతజ్ఞతలు**

**జగన్ పాలనలో 'అమ్మఒడి' కేవలం ఒకరికి మాత్రమే - తల్లికి వందనం అందరికీ**

**ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు**



**కందుకూరు పెన్ పవర్, జూన్ 14**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న తల్లికి వందనం పథకం పేద తల్లులకు అండగా నిలుస్తోందని, ఇంట్లో ఎంతమంది విద్యార్థులుంటే అందరికీ లబ్ధి కలగడం ఇదే మొదటిసారి అని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ఇచ్చిన మాట ప్రకారం పాఠశాలలు ప్రారంభమైన రోజే తల్లుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడం ద్వారా ప్రభుత్వానికి చదువుకునే విద్యార్థులు పట్ల నిబద్ధత స్పష్టమవుతోందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 67,27,164 మంది విద్యార్థులను గుర్తించి, వారికి లబ్ధి కలిగేలా రూ.10,091 కోట్లు కేటాయించామని, ఇందులో రూ.8,745 కోట్లు తల్లుల ఖాతాల్లోకి, మిగతా రూ.1,346 కోట్లు పాఠశాలల అభివృద్ధికి వినియోగిస్తున్నామని వివరించారు. ఒక్క ఇంట్లో ఒక విద్యార్థి ఉంటే రూ.13 వేలు, ఇద్దరు విద్యార్థులు ఉంటే 26 వేలు, ముగ్గురు విద్యార్థులు ఉంటే 39 వేలు, నలుగురు విద్యార్థులు ఉంటే 52 వేలు ఐదు విద్యార్థులు ఉంటే రూ.65 వేల వరకు జమచేయడం వల్ల తల్లిదండ్రుల్లో ఆనందం నెలకొందన్నారు.తల్లికి వందనం పథకం లబ్ది పొందిన విద్యార్థుల్లో బీసీలు 29.82, ఎస్సీలు 11.76 ఎస్టీలు 4.26, లక్షల మంది, మైనార్టీ విద్యార్థులు 66,500 మంది ఈ డబ్ల్యూ సి లో 8.44 లక్షల మంది ఉన్నారని తెలిపారు.గత వైసీపీ ప్రభుత్వంతో పోలిస్తే ఈసారి అదనంగా 24.65 లక్షల మంది విద్యార్థులకు పథకం వర్తింపజేయడం, రూ.3,205 కోట్లు అదనంగా కేటాయించడం జరిగిందని తెలిపారు. తల్లికి వందనం పథకంలో రూ.2 వేలు మంత్రి లోకేశ్ జేబులోకి వెళ్లాయని వైసీపీ నేతలు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అబద్ధమని, దీనిని తాను తీవ్రంగా ఖండిస్తున్నానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. కనీసం తల్లికి గౌరవం ఇవ్వలేని జగన్ రెడ్డి ఈరోజు తల్లికి వందనం గురించి మాట్లాడటం సిగ్గుచేటు అని ఎద్దేవా చేశారు. జగన్ పాలనలో విద్యార్థుల భవిష్యత్తు నాశనం చేశారని,2019 సార్వత్రిక ఎన్నికలలో విద్యార్థులకు కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య అందిస్తానన్న హామీని జగన్ రెడ్డి నిలబెట్టుకోలేదని, దాంతో బడుగు బలహీన మైనార్టీ వర్గాలకు చెందిన 12 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు నాశనమైందన్నారు. విద్యార్థులు స్కూల్ ఫీజులకు అప్పులు చేయాల్సిన పరిస్థితిని తల్లికి వందనం పథకం తీరుస్తోందన్నారు.పాఠశాలలు మొదలయ్యే రోజే నగదు జమ చేస్తూ, తల్లిదండ్రుల విశ్వాసం పొందిన ఈ పథకం జగన్ రెడ్డికి అసహనంగా మారిందని, అందుకే తప్పుడు ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టించేందుకు ప్రయత్నిస్తున్నారని నాగేశ్వరరావు మండిపడ్డారు.

### వెలుగొండ ప్రాజెక్టును

# పూర్తి చేయాలి



**చంద్రశేఖరపురం, పెన్ పవర్ జూన్ 14**

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో చంద్రశేఖరపురం మండలంలోని దర్శితిమ్మక్కపల్లె గ్రామములో మండలం సహాయ కార్యదర్శి గువ్వల నర్సింహులు ఆధ్యక్షత శనివారం గ్రామసభ నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఐ మండల కార్యదర్శి యస్ కె వై పెద్ద మస్తాన్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంతంలో రైతులు వ్యవసాయం సాగు చేసుకొనుటకు తగినంత వర్షపాతం లేక భూములు ఎడారిగా మారి బీడు భూములుగా మిగిలిపోయాయని, గ్రామాలలో ఎలాంటి జీవనోపాధి లేక ఇతర ప్రాంతాలకు వలసలు పోతున్నారని అన్నారు. ఎక్కడికి వెళ్ళలేక గ్రామాల్లో నివసిస్తున్న రైతులు నిత్యం పెరుగుతున్న నిత్య ఆవసర సరుకులు కొనలేక ఆనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు వెలుగొండ ప్రాజెక్టు ప్రభుత్వం పూర్తి చేయకపోతే జీవనోపాధి కొరకు ఇతర ప్రాంతాలకు వలసలు పోయి ఊర్లకు ఊర్లె ఖాళీ అయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయని తెలిపారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెలిగొండ ప్రాజెక్టుకు శంకు స్థాపన చేసి 30 సంవత్సరాలు గడిచిందని, అప్పటి నుండి ఇప్పటి వరకు ఎన్ని ప్రభుత్యాలు మారిన ప్రాజెక్టు పూర్తి కాలేదని తెలిపారు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేస్తానని ఎన్నికల సమయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పశ్చిమ ప్రాంత ప్రజలకు చెప్పారు అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టిన సమయంలో వెలుగొండ ప్రాజెక్టుకు తక్కువ నిధులు కేటాయించారని అన్నారు భారత కమ్యూనిస్ట్ పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో పశ్చిమ ప్రాంత రైతులు ప్రజలు ఉద్యమాలు చేసినప్పటికి ప్రభుత్వం నుండి స్పందన లేకపోగా నిత్యము కరువుతో గ్రామాల్లో వలసలు పెరుగుతున్నాయని అన్నారు.వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేయుటకు అధిక నిధులను కేటాయించి ప్రాజెక్టును పూర్తి చేయాలని కోరారు ఈ కార్యక్ర మంలో జాయింట్ కార్యదర్శి యస్ కె మౌలాలి, షేక్ నాయబ్ రసూల్, ఆది లక్ష్మమ్మ, గోవిందు, ఏసు పాదం, రవేలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రక్త దాతలు దేవుళ్ళతో సమానం

### డీఎస్పీ బాలసుబ్రమణ్యం









**కందుకూరు పెన్ పవర్, జూన్ 14**

రక్తదాతలు దేవుళ్ళతో సమానమని కందుకూరు డిఎస్పి సిహెచ్ వి బాలసుబ్రమణ్యం అన్నారు. ప్రపంచ రక్త దాతల దినోత్సవం సందర్భంగా కందుకూరు పట్టణ పోలీస్ స్టేషన్లో కందుకూరు డివిజనల్ పోలీస్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని డీఎస్పీ బాలసుబ్రమణ్యం రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా కందుకూరు డిఎస్పి మాట్లాడుతూ రక్తదానం చేసే వాళ్ళు దేవుళ్లతో సమానమని అన్నారు. ఒకరు చేసే రక్తదానం నలుగురు ప్రాణాలను కాపాడుతుందని ఆయన అన్నారు. కందుకూరు సిఐ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ 18 సంవత్సరాల వయసు నుండి 60 సంవత్సరాల వయసు కలిగిన వారు ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తం ఇచ్చినందువల్ల మనిషి ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. కందుకూరు రెడ్ క్రాస్ చైర్మన్ చెన్నా రామాంజనేయులు మాట్లాడుతూ రక్తదానం సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ స్వీకరించాలని అన్నారు. రక్తదానం నేత్రదానం అవయవదానం ప్రకృతి వైపరీత్యాల్లో సేవ చేయడం వల్ల రెడ్ క్రాస్ కు ఎంతో గుర్తింపు వచ్చిందని తెలిపారు. కందుకూరు రెడ్ క్రాస్ వారి సహకారంతో 61 ప్యాకెట్ల రక్తాన్ని కావలి రెడ్ క్రాస్ వారు రక్తాన్ని సేకరించారు. కందుకూరు సిఐ,పట్టణ ఎస్ఐ, పోలీసు సిబ్బంది, ఆక్స్ఫర్డ్ విద్యాసంస్థల డైరెక్టర్ బాల భాస్కర్, సిబ్బంది, మానవతా, వివిధ కార్మిక సంఘాల వారు, యువత రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సై శివ నాగరాజు, రూరల్ ఎస్ఐ మహేంద్ర నాయక్, చిలకపాటి మధు, ఆర్యవైశ్య మీడియా చైర్మన్ డాక్టర్ చక్కా వెంకట కేశవరావు, మానవతా ప్రెసిడెంట్ గుర్రం చిన అల్లూరయ్య తదితరులు పాల్గొన్నారు.



## వ్యవసాయ శాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరణ- షేక్. మహమ్మద్



పెన్ పవర్ ,కంభం జూన్ 14

కంభం మండల వ్యవసాయ శాఖ అధికారిగా షేక్. మహమ్మద్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో అర్ధవీడు మండల వ్యవసాయ శాఖ అధికారి గా పని చేస్తూ ఇటీవల బదిలీలలో కంభం వ్యవసాయ శాఖ అధికారిగా రావడం జరిగింది. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ రైతులకు అందుబాటులో ఉంటానన్నారు. ప్రతి గ్రామం సందర్శించి రైతుల కష్టాలు తెలుసుకొని వ్యవసాయ శాఖ తరపున సూచనలు సలహాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. మండలంలోని రైతులు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తమను సంప్రదించాలని కోరారు . ప్రతి రైతు వ్యవసాయ సూచనలు పాటించాలని కోరారు.

## 15న పాకల బీచ్ వద్ద యోగాంధ్ర- 2025 - జిల్లా కలెక్టర్



కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ జూన్ 14

యోగాంధ్ర- 2025 మాసోత్సవాల్లో భాగంగా ముఖ్యమైన పర్యాటక కేంద్రాలను గుర్తించి అక్కడ యోగ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతోందని, అందులో భాగంగా జూన్ 15వ తేదీన సింగరాయకొండ మండలంలోని పాకల బీచ్ వద్ద ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు యోగా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా నేడొక ప్రకటన లో తెలిపారు. ఈ యోగ కార్యక్రమంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొంటారు. ఈ యోగ కార్యక్రమంలో ఆ ప్రాంత ప్రజలు విస్తృతంగా పాల్గొనాలని, యోగ కార్యక్రమానికి హాజరుగు వారు తమతో పాటు యోగ మ్యాట్ ను తీసుకురావలసిందిగా తెలియజేశారు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

### తహసిల్దార్ కృష్ణారెడ్డి స్పష్టం





పొదిలి, పెన్ పవర్, జూన్ 14

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యపడుతుందని మండల తహసిల్దార్ ఎం వి కృష్ణారెడ్డి చెప్పారుయోగేంద్ర వారోత్సవాల్లో భాగంగా శనివారం నాడు మండలంలోని మల్లవరం గ్రామంలో జరిగిన యో గా శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా తహసిల్దార్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ యోగా వల్ల మానసిక ఒత్తిళ్ల ను దూరం చేయవచ్చు అన్నారు ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఆయన చెప్పారు అందులో భాగంగానే ప్రభుత్వం యోగాంధ్రను నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ కృష్ణారెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి ఎం పద్మ, సచివాలయ సిబ్బంది, తెలుగుదేశం నాయకులు వై వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తల్లికి వందనం...తల్లుల కళ్ళల్లో ఆనందం

### - పేదల ఇంట అద్భుత పథకం - విద్యాభివృద్ధి కోసం అహర్నిశలు కృషి

### - ప్రభుత్వంపై హర్షం వ్యక్తం చేస్తున్న తల్లితండ్రులు - ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి











మార్కాపురం ఆర్.సి ఇన్చార్జి పెన్ పవర్ జూన్ 14

తల్లికి వందనం పథకంకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిధులిచ్చి తల్లుల ఖాతాల్లో జమ చేయడంతో ప్రతి ఇంటిలో పండుగ వాతావరణం నెలకొందని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు.శనివారం పట్టణంలోని పలు వార్డులలో ఆయన పర్యటించి తల్లిలో అకౌంట్ లలో నగదు జమ అయ్యాయా లేదా ఆనీ ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పలు లబ్ధిదారుల కుటుంబ సభ్యులతో పిల్లలను బాగా చదివించాలని,వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల మాట్లాడుతూ విద్యాభివృద్ధి కోసం కూటమి సర్కార్ అహర్నిశలు శ్రమిస్తోందని తెలిపారు.కూటమి ప్రభుత్వం విద్యకు తొలి ప్రాధాన్యత ఇస్తూ చిన్నారుల చదువు కోసం కృషిచేస్తుందని అన్నారు. ప్రభుత్వం తల్లికి వందనం కార్యక్రమంలో భాగంగా ఒక్కొక్కరికి రూ.13 వేలు జమ చేసి ఎన్నికల్లో చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నారన్నారు. సూపర్-6 పథకాల్లో బాగంగా అన్ని హామీలను చంద్రబాబు ఒక్కొక్కటిగా నెరవేర్చుతూ వస్తుండ దంతో వైసీపీ నేతల్లో భయం ఏర్పడిందన్నారు.స్థానిక ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లోకేష్ లకు మహిళలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రక్తదానం చేయడంలో హాఫ్ సెంచరీ చేసిన లొక్కు శరత్ బాబు

### ప్రపంచ రక్త దానాల దినోత్సవ సందర్భంగా 50వ పర్యాయంగా రక్తదానం చేసిన శరత్ బాబు.

### పలువురు అభినందనలు.



కొమరోలు పెన్ పవర్ జూన్ 14

కొమరోలు మండలం బాదినేని పల్లె గ్రామానికి చెందిన దివ్య హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు లుక్కు శరత్ బాబు 50 పర్యాయం రక్తదానం చేసి రక్తదానం చేయడంలో ఆప్ సెంచరీ పూర్తి చేయడంతో శరత్ బాబును పలువురు అభినందిస్తున్నారు. బాదినేని పల్లి గ్రామానికి చెందిన శరత్ బాబు గత పదేళ్ల క్రితం దివ్య హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ను స్థాపించారు తద్వారా అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు పేదల నిరుపేదలకు వృద్ధులు వికలాంగులకు అనాధలకు హెల్పింగ్ హాండ్స్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు అందించి వారిని ఆదుకుంటున్నారు అంతేగాక కొమరోలు మండలంలోని పేద నిరుపేదల కుటుంబాలకు చెందిన వ్యక్తులు మృతి చెందిన సందర్భాలలో వారి శవాలను కొన్ని రోజులపాటు భద్రంగా భద్రపరిచేందుకు మీరుగా డీ ఫ్రీజర్ను కొనుగోలు చేసి కొమరోలు ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేశారు దీనితో మృతుల కుటుంబ సభ్యులు బంధువులు దూర ప్రాంతాల నుంచి వచ్చి చివరి చూపు చూసుకొనే అవకాశం కలుగుతున్నది బాగా శరత్ బాబు వ్యక్తిగతంగా కూడా అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు అందులో భాగంగా రక్తదానం కూడా చేయటానికి అలవాటు పడ్డారు. రక్తదానం మహాదానమని రక్తదానం చేయటం వలన రోగుల ప్రాణాలను కాపాడవచ్చని దృడ సంకల్పంతో ఉన్న శరత్ బాబు మొన్నటి వరకు 49 పర్యాయాలు రక్తదానం చేసిన శరత్ బాబు శనివారం ప్రపంచ రక్త దాతలు దినోత్సవ సందర్భంగా గిద్దలూరు లోని రమేష్ ఆసుపత్రిలో రక్తదానం చేసి రక్తదానం చేయడంలో ఆప్ సెంచరీ చేశారు గిద్దలూరు లోని రమేష్ ఆస్పత్రిలో ప్రపంచ రక్తదాతల దినోత్సవ సందర్భంగా నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించగా, ఆ కార్యక్రమంలో మేమున్నాం సేవా సమితి అధ్యక్షులు చల్లా అశోక్ రెడ్డి నంద్యాల బ్లడ్ బ్యాంక్ మేనేజర్ అచ్చు తదితరులు పాల్గొన్నారు. రక్తదానం చేయడంలో ఆప్ సెంచరీ చేసిన శరత్ బాబును ,చల్ల అశోక రెడ్డిని ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. 50 పర్యాయాలు రక్తదానం చేసిన శరత్ బాబును కొమరోలు గిద్దలూరు మండలాలలోని పలువురు అభినందిస్తున్నారు. మానవసేవయే మాధవసేవ అనే మదర్ తెరిసా సూక్తిని వ్యక్తిగతంగా తాను దివ్య హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ ద్వారా పాటిస్తున్నామని శరత్ బాబు తెలిపారు. తండ్రి చేస్తున్న సేవా కార్యక్రమాలకు ఆకర్షితురాలైన శరత్ బాబు చిన్నారి కూతురు కూడా తండ్రి బాటలో నడుస్తూ తనదైన శైలిలో సేవా కార్యక్రమాలు చేస్తూ పలువుని ఆకర్షిస్తున్నది.

# కొమరోలు మండల సర్వేయర్ పఠాన్ సిలర్ ఖాన్ ఎర్రగొండపాలెం కు బదిలీ

### 2024 సెప్టెంబర్ నెలలో కొమరోలు బదిలీపై వచ్చిన సిలార్ ఖాన్.



కొమరోలు పెన్ పవర్ జూన్ 14

కొమరోలు మండల తాసిల్దార్ కార్యాలయంలో మండల ల్యాండ్ సర్వే ఆఫీసర్ గా పనిచేస్తున్న పఠాన్ సిలార్ ఖాన్ ను ఎర్రగొండపాలెం లోని తాసిల్దార్ కార్యాలయానికి మండల ల్యాండ్ సర్వే ఆఫీసర్ గా నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. గత ఏడాది వరకు రాచర్ల లోని తాసిల్దార్ కార్యాలయంలో ఎం ఎల్ ఎస్ ఓ గా పనిచేస్తున్న సిల్వర్ ఖాన్ ను కొమరోలు తాసిల్దార్ కార్యాలయంలోని మండల ల్యాండ్ సర్వే ఆఫీసర్ పోస్టుకు బదిలీ చేశారు. ఆ మేరకు సిలర్ఖాన్ 2024 సెప్టెంబర్ 28వ తేదీన కొమరోలు తహసిల్దార్ కార్యాలయంలో ఎంఎల్ఎస్ఓగా ఉద్యోగ బాధ్యతలు స్వీకరించి విధులు నిర్వహిస్తున్నారు. అయితే ప్రస్తుతం కొమరోలు లోని తాసిల్దార్ కార్యాలయంలో గల మండల ల్యాండ్ సర్వే ఆఫీసర్ పోస్టును ప్రభుత్వము మండల డిప్యూటీ సర్వే పోస్టుగా మార్పు చేయడంతో సిల్వర్ ఖాన్ ను ఎర్రగొండపాలెం లోని తాసిల్దార్ కార్యాలయంలో గల మండల ల్యాండ్ సర్వే ఆఫీసర్ పోస్టుకు బదిలీ చేశారు. అయితే కొమరోలు తాసిల్దార్ కార్యాలయం లోని మండల డిప్యూటీ సర్వేయర్ పోస్టుకు మరొకరిని నియమిస్తున్నట్లుగా ఉత్తర్వులు వెలబడలేదని కార్యాలయ సిబ్బంది తెలిపారు. గత తొమ్మిది నెలలుగా సిల్వర్ ఖాన్ కొమరోలు తాసిల్దార్ కార్యాలయంలో మండల ల్యాండ్ సర్వే ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తూ, అటు అధికారుల నుంచి ,నుంచి ఇటు రైతులు ,అన్ని వర్గాల ప్రజల నుంచి ప్రశంసలు, అభినందనలు పొందారు.

## ప్రారంభమైన విద్యార్థుల బస్సు పాస్ జారీ



కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, జూన్ 14

కనిగిరి ఆర్ టి సి డిపో పరిధిలో 2025 - 2026 విద్యా సంవత్సరానికి గాను శనివారం నుంచి కనిగిరి ఆర్ టి సి బస్ పాస్ కేంద్రంలో స్టూడెంట్ పాస్ లు జారీ చేస్తున్నామని కనిగిరి ఆర్ టి సి డిపో మేనేజర్ మహమ్మద్ సయనా బేగం తెలిపారు. విద్యార్థులు స్టూడెంట్ పాస్ ను ఎ పి ఎస్ ఆర్ టి సి వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకొని తమ విద్యాసంస్థ నుంచి దరఖాస్తు ఫారం పై ప్రిన్సిపాల్ సంతకం, ప్రిన్సిపాల్ సీల్ వేయించుకొని బస్ పాస్ కేంద్రంలో స్టూడెంట్ బస్ పాస్ పొందవచ్చునని అన్నారు.

## మేమున్నాం సేవా సమితి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం



గిద్దలూరు పెన్ పవర్ జూన్ 14

గిద్దలూరు పట్టణంలో ప్రపంచ రక్తదాన దినోత్సవం పురస్కరించుకొని మేమున్నాం సేవా సమితి అధ్యక్షుడు చల్లా ఆధ్వర్యంలో శనివారం మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.ఈ రక్త దానశిభిరాని టిడిపి నాయకులు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి ప్రారంభించారు. ఉత్సాహవంతమైన 27 మంది యువకులు, ప్రజాప్రతినిధులు పాల్గొని రక్తదానాన్ని చేశారు. రోడ్డు ప్రమాదాలు, గర్భిణీ స్త్రీల డెలివరీ, తల సేమియా అలానే మరికొన్ని ఆపద సమయంలో మీరు ఇచ్చే రక్తం వారికి ఎంతో ఉపయోగపడుతుందని టిడిపి నాయకులు కృష్ణ కిషోర్ రెడ్డి అన్నారు. నిరంతరం రక్తదానం చేయిస్తూ రక్తదానం చేస్తూ ప్రజాసేవకే అంకితమైన చల్లా అశోక్ రెడ్డిని కృష్ణ కిషోర్ రెడ్డి అభినందించారు. రక్త దానం చేసిన రక్తదాతలకు పలువురు ప్రముఖులు ప్రశంస పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో మేమున్నాం సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థినీ,విద్యార్థులకు యోగాంధ్రపై వ్యాసరచన పోటీలు

గిద్దలూరు పెన్ పవర్ జూన్ 14

ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరియ విశ్వవిద్యాలయం గిద్దలూరు శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్క రించుకొని 9 , 10 వతరగతులు చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు యోగాంధ్రపై వ్యాసరచన పోటీలు ఈ నెల 16 న శాఖ గ్రంధాలయంలో ఉదయం 9 -00గంటలకు నిర్వహించనున్నట్లు, పోటీల్లో గెలుపొంది విజేతలైన వారికి బహుమతులు అందచేయబడునాని ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరియ విశ్వవిద్యాలయం సిస్టర్ స్రవంతి ఒక ప్రకటనలో తెలిపారు. పూర్తి వివరాలకు:చరవాణి నెంబర్ ను 7780122987 సంప్రదించాలని ఆమె కోరారు.

# సబ్ జైలును తనిఖీ చేసినప్రధాన న్యాయమూర్తి ప్రకాశం జిల్లా సేవాధికారి చైర్ పర్సన్ ఏ. భారతి

## ప్రతిఒక్కరు చట్టాలను అతిక్రమించకూడదు

**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 14**

ప్రధాన న్యాయమూర్తి ప్రకాశం జిల్లా న్యాయ సేవాధికారి చైర్ పర్సన్ ఏ. భారతి శనివారం గిద్దలూరు సబ్ జైలును తనిఖీ చేశారు .ఈ సందర్భంగా న్యాయమూర్తి విచారణ ఖైదీలను , డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో శిక్షను అనుభవిస్తున్న ఖైదీలను, వారి కేసుల వివరములను క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. తరువాత జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో న్యాయమూర్తి మాట్లాడుతూ దేవుడు ఇచ్చిన మానవ జన్మ ను మంచిని,చెడును గ్రహించే విచక్షణ జ్ఞానం మనుషులు కలిగి ఉండాలన్నారు. కుటుంబ సభ్యుల మధ్య తత్సంభాంధాలు ఉండాలని, అవి కొరవడిన నాడు మానవ సంబంధాలు, కుటుంబ సంబంధాలు విచ్చిన్నమైనప్పుడు సమాజంలో శాంతి ఉండదన్నారు .మనుషులు ఆవేశంతో విచక్షణ జ్ఞానాన్ని కోల్పోయి, నిగ్రహం నశించి నేరాలకు పాల్పడుతున్నారని, తద్వారా కుటుంబ సభ్యులను కోల్పోతున్నారని పేర్కొన్నారు, ప్రతి ఒక్కరు చట్టాలను అతిక్రమించకూడదన్నారు. మత్తు పదార్థాలను వాడిన యువత ఆరోగ్యాన్ని నిర్వీర్యం చేసుకోవడమే కాక కుటుంబ సభ్యులకు దూరమవుతున్నారని, ఇంద్రియ నిగ్రహం లేక నేరాలకు పాల్పడుతున్నారన్నారని, చేసిన తప్పులకు పశ్చాతాపం చెంది ,చెడు అలవాట్లను వీడి పటిష్టమైన కుటుంబ వ్యవస్థను ఏర్పరచుకోవాలన్నారు. బెయిలు ,అరెస్టు ఉచిత న్యాయ సహాయం గురించి



అవగాహన కల్పించారు. విచారణ ఖైదీలకు అందుతున్న సదుపాయాలను,వారికి అందుతున్న ఆహారము పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం నందు ప్రకాశం జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ సెక్రటరి యస్.కె. ఇబ్రహీం షరీఫ్ ,గిద్దలూరు అడిషనల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కె. భరత్ చంద్ర ,సబ్ జైల్ సూపరెండేంట్ యు. లింగారెడ్డి ,లీగల్ ఎయిడ్ న్యాయవాది సిహెచ్. పోలయ్య, పారా లీగల్ వాలంటీర్ అద్దంకి. మధుసూధనరావు ,జైలు సిబ్బంది జైల్ శిక్షను అనుభవిస్తున్న ఖైదీలు పాల్గొన్నారు.





# వైభవంగా లక్ష్మీ నరసింహస్వామి పల్లకీసేవ

## - ఆలయంలో దేవత మూర్తులకు విశేష పూజలు



**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, జూన్ 14**

కనిగిరి కేటీఆర్ టెక్నో స్కూల్ ప్రాంగణంలో వేంచేసియున్న శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం లో శనివారం శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారికి పల్లకి సేవాకార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. పల్లకి సేవ అనంతరం దేవత మూర్తులకు విశేష అభిషేకాలు, పూజలు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈసందర్భంగా అల్పాహారం దాతలు కోటతిప్పల గ్రామస్తులు జగదాబి లక్ష్మీ నరసరాజు జానకమ్మ. కొండంరాజు జానకీ దంపతులు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో దేవస్థానం కమిటీ అధ్యక్షులు కుందురు తిరుపతి రెడ్డి, కార్యదర్శి కొప్పరపు సత్యాలు, కోశాధికారి ఉప్పాల నరశింహరావు, సభ్యులు సింగరాజు మాలకొండేశ్వరరావు, రఘురామిరెడ్డి, ఉప్పాల సుబ్బారావు, వెంకటప్పారెడ్డి, మహేష్ , బచ్చలి భాస్కర్, పల్లా మాలకొండయ్య, శ్రీనివాసరావు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# సెల్ ఫోన్ పోగొట్టుకున్న బాధితునికి అప్పగించిన ఎస్ఐ వెంకటేశ్వర నాయక్



**చంద్రశేఖరపురం, పెన్ పవర్ జూన్ 14**

పోగొట్టుకున్న సెల్ ఫోన్ ను సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి బాధితుడికి అందజేసిన సంఘటన సిఎస్పురం లో జరిగింది స్థానిక ఎస్సై వెంకటేశ్వర్ నాయక్ ఇచ్చిన వివరాల ప్రకారం మండలంలోని మిట్టపాలెం గ్రామానికి చెందిన పడుచూరి మోసే జూన్ నెల రెండో తేదీన తన సెల్ ఫోన్ పోగొట్టుకున్నాడు ఈ విషయంపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు ఫిర్యాదు వచ్చిన వెంటనే స్పందించిన ఎస్సై సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి సెల్ ఫోను కనుగొన్నారు శనివారం స్థానిక పోలీస్ స్టేషన్లో బాధితునికి సెల్ ఫోన్ అప్పగించారు ఈ సందర్భంగా పలువురు ఎస్ఐ వెంకటేశ్వర నాయక్ ను అభినందించారు.

# గుర్తుతెలియని వ్యక్తి మృతి



**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 14**

గిద్దలూరు రైల్వే స్టేషన్ సమీపంలోని రైల్వే క్వాటర్స్ పాములపల్లి రైల్వే గేట్ సమీపంలో శనివారం గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. రెండు రోజులుగా ఇదే ప్రాంతంలో తిరుగుతూ ఆ వ్యక్తి మృతి చెందినట్లుగా రైల్వే పోలీసులు గుర్తించారు. ఎవరన్నా మృతుడిని గుర్తిస్తే రైల్వే పోలీసులను సంప్రదించాలని కోరారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

# పొదిలి లో జరిగిన జగన్ పర్యటనలో మహిళలపై దాడి కేసులో 9 మంది అరెస్ట్

**పొదిలి, పెన్ పవర్, జూన్ 14**

పొదిలిలో ఇటీవల జరిగిన వైయస్ జగన్మోహన్ రెడ్డి పర్యటనలో శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న తెలుగుదేశం పార్టీకి చెందిన కొందరు మహిళల పై వైసీపీకి చెందిన కొందరు దాడి జరిపిన కేసులో ఐదు మందిని, అలాగే స్థానిక పొగాకు బోర్డులో జరిపిన దాడికి సంబంధించిన కేసులో మరో నలుగురిని మొత్తం తొమ్మిది మందిని అరెస్టు చేయడం జరిగిందని పొదిలి పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం వెంకటేశ్వర్లు శనివారం నాడు చెప్పారు ఆయా కేసుల్లో నీ నిందితులను పొదిలి ఎస్ ఐ వేమన అరెస్టు చేశారని సీఐ తెలిపారు శాంతి భద్రతలకు విఘాతం కలిగించేవారు ఏ రాజకీయ పక్షానికి చెందిన వారైనప్పటికీ, వారిపై చర్యలు తీసుకోవడంలో వెనుకాడబోమని సిఐ వెంకటేశ్వర్లు హెచ్చరించారు.

# చిరుద్యోగులకు తల్లికి వందనం పథకం వర్తింపు చేయాలి

## - ఎన్నికల హామీలు అమలు కోసం సిపిఐ ప్రజా పోరాటానికి సిద్ధం

## - సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి ఈశ్వరయ్య పిలుపు

**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు జూన్ 14**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంబించిన తల్లికి వందనం పథకం స్కీం వర్కర్స్ కు మున్సిపల్ కార్మికుల పిల్లలకు,చిరుద్యోగులకు వర్తింపు చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి ఈశ్వరయ్య డిమాండ్ చేశారు.ప్రకాశం జిల్లా సీపీఐ జిల్లా కార్యవర్గ సమావేశం కొత్తకోట వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి.ఈశ్వరయ్య మాట్లాడుతూ ఈనెల 21,22,23 తేదీల్లో దర్శిలో జిల్లా మహాసభలు జరుగనున్నాయని తెలిపారు. రాష్ట్రంలో టిడిపి, జనసేన, బిజెపి కూటమి పాలన ఏడాది పాలనలో ఎన్నికల హామీలు అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని, సూపర్ సిక్స్ పథకాలు అమలు కు నోచుకోలేదని, ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం ప్రజా వ్యతిరేకిత కూడకట్టుకున్నదని ఆయన విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలన ఏ మాత్రమూ సంతృప్తికరంగా లేదని, రాష్ట్ర ప్రజలకు అధిక ధరలు, ప్రజలపై పన్నుల భారాలు,అప్పులు తప్ప ఆదాయం లేని పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు. గత వైసిపి ప్రభుత్వం అప్రజాస్వామికంగా వ్యవహరిస్తుందనే ఉద్దేశంతో విసిగిపోయిన ప్రజలు కూటమి ప్రభుత్వానికి రాష్ట్రంలో అధికారం కట్టబెట్టారని ఆ నమ్మకాన్ని టిడిపి కూటమి ప్రభుత్వం నిలబెట్టుకోలేదని విమర్శించారు. యోగా పేరుతో అధికారులను నెలరోజులుగా దానిచుట్టూ




తిప్పుతున్నారని విమర్శించారు. ఆగస్టు 20నుండి 25 వరకు సీపీఐ రాష్ట్ర 28వ మహాసభలు ఒంగోలు పట్టణంలో అత్యంత వైభవంగా జరుగనున్నాయని వెయ్యి కళాజాతాలు, కళా బృందాలు పాల్గొంటారని ఆగస్టు 23న చలో ఒంగోలు విజయవంతం చేద్దామని ఈశ్వరయ్య తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి యం.యల్. జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్.వెంకట్రావు, అందె నాసరయ్య, వై. రవీంద్రబాబు,వి. హనుమారెడ్డి, సయ్యద్ యాసిన్, కె.వి.కృష్ణ గౌడ్, సయ్యద్ మౌలాలి,యం. విజయ,ఆర్.రామకృష్ణ,పి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# యువత రక్తదానం చేయడానికి ముందుకు రావాలి

## మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

## - పలువురు రక్తదాతలకు సన్మానం



**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, జూన్ 14**

రక్తదానం మానవత్వానికి ప్రతీక అని రక్తదానం చేస్తే మరోకరి ప్రాణం కాపాడిన వారవుతారని కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్, న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. ప్రపంచ రక్తదాతల దినోత్సవం పురస్కరించుకుని శనివారం కనిగిరి మున్సిపాలిటీ కార్యాలయం చైర్మన్ ఛాంబర్ నందు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ,గుడ్ హెల్ప్ ఫౌండేషన్,కె ఎస్ ఎం ఎడ్యుకేషనల్ సోసైటీ ఆధ్వర్యంలో రక్త దాతల అభినందన సత్కార, సన్మానం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఇప్పటివరకు 54 సార్లు రక్త దానం చేసిన ముత్యాల శ్రీనివాస రెడ్డి, 40 సార్లు రక్త దానం చేసిన వర్రా చిన్న సింగా రెడ్డి,18 సార్లు రక్త దానం చేసిన మారెళ్ల వెంకట కృష్ణ రెడ్డి కి పూల మాల, శాలువాతో సత్కారం చేసి ఘనంగా సన్మానం చేసి వారిని అభినందించారు. ఈసందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ యువత రక్తదానం చేయడానికి ముందుకు రావాలని సూచించారు. అన్ని దానాల కన్నా రక్త దానం గొప్పదని చెప్పారు. రక్తదానం చేసినవారికి సన్మానం చేయడం ద్వారా, వారి త్యాగాన్ని గుర్తించి, వారిని గౌరవించినట్లు అవుతుందని అన్నారు. రక్తదానం చేసేవారికి సన్మానం చేయడం ద్వారా మరిన్ని రక్త దానాలు చేయడానికి ఇతరులను ప్రోత్సహించవచ్చునని రక్తదానం గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి ఇది ఒక మంచి మార్గం అని కార్యనిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ వాలంటీర్, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మంద్రు రమేష్ బాబు,జి ఎస్ అండ్ జి డి కె ఫౌండేషన్ కోఆర్డినేటర్ నవ కుమార్, మదర్ సేవా సమితి అధ్యక్షులు నాయబ్ రసూల్, మాజీ ఎఎంసి డైరెక్టర్ బొట్టు శ్రీను, షేక్ నాగుర్ బి, మద్దిశెట్టి భారతి తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ యోగా దినోత్సవం జయప్రదం చేయాలి

## యోగా గురు గోపాల్ రెడ్డి పిలుపు

**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు జూన్ 14**

జూన్ 21న విశాఖపట్నంలో జరుగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జయప్రదం చేయాలని యోగా గురువు గోపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. పతంజలి యోగ మిత్ర మండలి ఆధ్వర్యంలో యోగాసనాలు, ప్రాణాయామం, సూర్య నమస్కారాల పై అవగాహన సదస్సును స్థానిక రంగారాయుని చెరువు గాంధీ పార్కులో ఏర్పాటు చేసిన యోగా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన యోగాంధ్ర కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సామూహికంగా వారి వారి ప్రాంతాల్లో జూన్ 21వ తేదీన నిర్వహించి రికార్డ్ నెలకొల్పే దిశగా పాటుపడాలన్నారు. యోగ సాధన తో ఆరోగ్యము మానసిక ప్రశాంతత కలుగుతాయని, దీర్ఘవ్యాధులు సైతం తగ్గుముఖం పడతాయని, కరోనా వంటి అంటు వ్యాధులు సైతం దరి చేరవని, మధుమేహం రక్తపోటు తదితర సంప్రదాయ రోగాలు అదుపులో ఉంటాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం సూచించినట్లుగా జూన్ 21 అంతర్జాతీయ యోగా కార్యక్రమాల పోర్టల్ లో ప్రతి ఒక్కరూ తమ పేరు



నమోదు చేసుకోవాలని కోరారు. “యోగాతో ఒకే ప్రపంచం - ఒకే ఆరోగ్యం” నినాదంతో ఈ 2025 యోగా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని, యోగాంధ్ర కార్యక్రమాల విషయాలను విశదీకరించారు. సమావేశంలో పతంజలి యోగ మిత్ర మండలి సభ్యులు మురళి, మారుతి, శ్రీనివాసరెడ్డి, వెంకటేశ్వర్లు, నాగార్జున, రామాంజనేయులు, దేసు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# యోగ ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలి

## ఆర్టీవో నాగలక్ష్మి





**కందుకూరు పెన్ పవర్, జూన్ 14**

యోగ ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలని ఆర్టీవో టీవీ నాగలక్ష్మి అన్నారు. కందుకూరు ప్రాంతీయ రవాణా శాఖ అధికారి టి వి నాగలక్ష్మి ఆధ్వర్యంలో ప్రీ ఇంటర్నేషనల్ యోగ డే సెలబ్రేషన్స్ ని కందుకూరు ప్రాంతీయ రవాణా శాఖ అధికారి వారి కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా యోగా యొక్క ప్రాముఖ్యత గురించి వివరిస్తూ యోగా అనేది శారీరక, మానసిక మరియు ఆధ్యాత్మిక ఆరోగ్యానికి ఎంతో ముఖ్యమైనదని, ఇది ఒత్తిడిని తగ్గించడంలో, మానసిక స్థితిని మెరుగుపరచడంలో, శ్వాసకోశ వ్యవస్థను మెరుగుపరచడంలో సహాయపడుతుందని యోగా ద్వారా, శరీరానికి, మనసుకు ప్రశాంతత లభిస్తుంది, దృఢత్వం మరియు వశ్యత పెరుగుతాయని, అదేవిధంగా యోగా వల్ల మానసిక ఆరోగ్యం, ఆధ్యాత్మిక అభివృద్ధి, రోగనిరోధక శక్తి, నిద్ర నాణ్యత కలుగుతాయని తెలియచేశారు.

ఈ కార్యక్రమంలో భాగంగా కందుకూరు మోటార్ వాహన తనిఖీ అధికారి చెన్నూరి రాంబాబు మాట్లాడుతూ యోగా ధ్యానం, మైండ్‌ఫుల్‌నెస్ శ్వాస వ్యాయామాల ద్వారా ఒత్తిడి, ఆందోళన, డిప్రెషన్ వంటి సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది అని అన్నారు. ఇది మానసిక ప్రశాంతతను, ఏకాగ్రతను పెంచుతుంది మానసిక స్పష్టతను అందిస్తుంది అని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా కందుకూరు హరిణి హాస్పిటల్ డాక్టర్ మల్లికార్జున్ రావు , చక్కా కేశవులు , ఆర్ ఎస్ ఎస్ సభ్యులు, ఎల్ఐసి డిఓ శశిధర్ రెడ్డి, ప్రాంతీయ రవాణా శాఖ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పేటలో కంపోస్టు యార్డును పరిశీలించిన అధికారుల బృందం

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూన్ 14:**

పురపాలక సంఘ పరిధిలోని కంపోస్టు యార్డును శనివారం నాడు ఎస్.ఈ.దాసరి శ్రీనివాసరావు.ఆర్.డి. ఎస్ హరికృష్ణ,ఈ.ఈ వెంకటేశ్వర్లు. పబ్లిక్ హెల్త్ రవికుమార్. ఎండి. శ్రీనివాసరావు. (ప్రాంతీయ ఉప కార్యనిర్వాహక ఇంజనీరు) మరియు మున్సిపల్ కమిషనర్ పీ. శ్రీహరి బాబు లు పరిశీలించారు.ఈ పరిశీలనలో యార్డు నిర్వహణ, వ్యర్థాల శుద్ధి ప్రక్రియ, పారిశుద్ధ్య పనులు తదితర అంశాలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. యార్డులో జరుగుతున్న పనుల పురోగతిని, వాటి నాణ్యతను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కంపోస్టు యార్డు మెరుగుదలకు అవసరమైన సూచనలు, సలహాలు ఇచ్చినట్లు తెలిసింది. పారిశుద్ధ్య నిర్వహణలో కంపోస్టు యార్డు కీలక పాత్ర పోషిస్తున్నందున, దాని పనితీరును మరింత సమర్థవంతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ



కార్యక్రమంలో ఏఈలు సానిటరీ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు

# చేనేత సాంప్రదాయాల కుప్పడం పట్టు చీరకు జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు లభించడం చీరాల గొప్పదనం

### ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య

**వేటపాలెం, పెను పవర్, జూన్ 14**

వేటపాలెం మండలం దేశాయిపేట గ్రామ పంచాయతీలో చేనేత కార్మికులను చీరాల ఎమ్మెల్యే మద్దలూరు మాలకొండయ్య కలిసి అభినందనలు తెలియజేశారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే మద్దలూరి మాలకొండయ్య మాట్లాడుతూ చీరాల చేనేత సాంప్రదాయాల కుప్పడం పట్టు చీరకు జాతీయస్థాయిలో ప్రత్యేక గుర్తింపు లభించడం చీరాల గొప్పదనం అని ఎమ్మెల్యే మద్దలూరి మాలకొండయ్య అన్నారు . సంప్రదాయ మగ్గాలపై నేతన్నలు నేసిన చీరాల కుప్పడం చీరలకు మార్కెట్‌లో ఇప్పటికే కొంత డిమాండ్ ఉంది. కేంద్ర ప్రభుత్వం తాజాగా జాతీయ అవార్డు ప్రకటించడంతో మరింత ప్రాచుర్యం పొందనుంది. దీంతో చేనేతల కష్టం ఇక ఫలించనుంది. జాతీయ మార్కెట్ లోనూ కుప్పడం చీరలు ప్రత్యేకతను సంతరించుకోనుంది. కేంద్ర ప్రభుత్వం ప్రకటనతో చీరాల పట్టు వస్త్రాల వ్యాపారుల్లో ఆనందం నెలకొంది.

**మగ్గాలపై మాత్రమే నేసే కుప్పడం పట్టు**

చీరాలలో మాత్రమే దొరికే కుప్పడం పట్టు వస్త్రాలకు తనదైన ప్రత్యేకత ఉంది. వీటిని మగ్గాలపై మాత్రమే నేస్తారు. ఎంతో నాణ్యతగా కలర్ ఫుల్ గా ఉండే కుప్పడం పట్టు చీరలు లైట్ వెయిట్ గా ఉంటాయి. అందుకే వీటిని ధరించడానికి మహిళలు ఉత్సాహపడుతుంటారు. అయితే రాష్ట్రంలోని మిగిలిన ప్రాంతాల్లో ఉండే ఉప్పాడ, ధర్మవరం లాంటి పట్టు వస్త్రాలతో పోలిస్తే కుప్పడం పట్టుకు ఇంతవరకు పాపులర్ కి అంతగా లభించలేదు. దానికోసం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా



చంద్రబాబు నాయుడు , చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య జిల్లా కలెక్టర్ ప్రత్యేకమైన చర్యలు చేపట్టారు. జనవరి 9న జరిగిన కేంద్ర బృంద పర్యటనలో ప్రత్యేకంగా కొప్పడం పట్టు వస్త్రాలతో ఒక చిన్న సైజు ఎగ్జిబిషన్ ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కుప్పడం పట్టు వ్యాపారస్తులు రకరకాల చీరలను ప్రదర్శించారు. కుప్పడం పట్టు క్వాలిటీ స్పెషాలిటీలతో సంతృప్తి చెందిన కేంద్ర బృందం ఇప్పుడు జాతీయ అవార్డుకు కుప్పం పట్టును సిఫార్సు



చేసింది. దేశ వ్యాప్తంగా కుప్పడం పట్టు పాపులారిటీకి ఈ అవార్డు దోహదపడుతుందని చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆప్కో చైర్మన్ సజ్జ హేమలత ,ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్ధన్ , సిద్ధిబుచ్చే శ్వరరావు గనిమ్మల పిచ్చయ్య, నాగమల్లేశ్వరి యర్ర బుద్ధి దుర్గా మల్లేశ్వరి , వెంగళ భరత్ ,మాచర్ల సాంబశివరావు, మాజీ సర్పంచ్ శ్రీధర్ మరియు తదితరులు పాల్గొన్నారు.





## గుంటూరు నగరంలో పారిశుధ్య పనుల పర్యవేక్షణ విధుల్లో నిర్లక్ష్యవైఖరి, వద్దు. నగర కమిషనర్ పులి శ్రీనివాసులు...

**పెన్ పవర్, గుంటూరు, జూన్. 14**



ప్రజారోగ్య విభాగ ప్రాధాన్యత మేరకు మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ (ఎంహెచ్ఓ) డాక్టర్ ఎం.రవిబాబుని తమ మాతృశాఖకు సరెండర్ చేస్తున్నామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ప్రజారోగ్య పరిరక్షణలో ప్రజారోగ్య విభాగం కీలకమని, అటువంటి విభాగం సమర్ధవంతంగా పనిచేసేలా పర్యవేక్షణ చేయాలని, అందుకు అవసరమైన సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపినప్పటికీ ఎంహెచ్ఓ రవిబాబు పనితీరు మెరుగు పరుచుకోలేదన్నారు. క్షేత్ర స్థాయి పర్యటనల్లో పలుమార్లు ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు సూచించినా పర్యవేక్షణ లోపం కొనసాగుతున్నందున, తమ మాతృశాఖకు తక్షణం సరెండర్ చేస్తున్నామని తెలిపారు. అలాగే పరిపాలన అవసరాల రీత్యా గుంటూరు తూర్పు నియోజకవర్గానికి రామారావు, పశ్చిమ నియోజకవర్గానికి సోమశేఖర్ లను ఇంచార్జి ఎంహెచ్ఓలు గా విధులు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశామన్నారు.

## రమాదేవి మృతి పార్టీకి తీరని లోటు

### తూనుగుంట్ల సాయిబాబా

**భట్టిప్రోలు,పెన్ పవర్, జూన్ 14**

తెలుగుదేశం పార్టీ నాయకురాలు కూరపాటి రమాదేవి(60) మృతి పార్టీకి తీరని లోటని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా అన్నారు. మండల కేంద్రమైన భట్టిప్రుగులు పంచాయితీ పరిధిలోని అద్దేపల్లి నివాసి ప్రముఖ తెలుగుదేశం పార్టీ నాయకురాలు కూరపాటి రమాదేవి శనివారం తెల్లవారుజామున అనారోగ్యంతో మృతి చెందారు.రమాదేవి మృతదేహానికి సాయిబాబా,ఎడ్ల జయశీలరావు,కంభం సుధీర్,డొక్కు శ్రీనివాసరావులు,, రమాదేవి మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం సాయిబాబా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి క్రియాశీల కార్యకర్తగా అద్దేపల్లి లో పేరెన్నిక గన్నదని పేర్కొన్నారు. ప్రతి ఎన్నికలో పార్టీ అభ్యర్థులకు తన వంతు కృషిచేసి వారి గెలుపున కు దోహద పడిందన్నారు. రమాదేవి మృతి పార్టీకి ఎనలేని లోటన్నారు.ఈ కార్యక్రమంలో కోటేశ్వరరావు పలువురు పార్టీ నాయకులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ముందుకొచ్చిన ఖరీఫ్ సాగు

## జలకళతో రైతుల్లో ఆశలు



50

పెన్ పవర్ ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో, జూన్, 14 : పల్నాడు జిల్లాలో 2025 ఖరీఫ్ సీజన్ ముందస్తుగా ప్రారంభమయ్యేందుకు రైతులు సన్నద్ధమవుతున్నారు. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న అకాల వర్షాలు, కృష్ణా నది పరివాహక ప్రాంతంలోని రిజర్వాయర్లలో నీటి నిల్వలు గణనీయంగా పెరగడంతో రైతాంగంలో ఆశావహ దృక్పథం నెలకొంది. శ్రీశైలం, నాగార్జునసాగర్, పులిచింతల రిజర్వాయర్లలో నీటి నిల్వలు పెరిగి, ప్రకాశం బ్యారేజీ నిండుకుండలా తొణికిసలాడుతోంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు ఖరీఫ్ పంటల సాగుకు పకడ్బందీ ప్రణాళికలతో ముందుకు సాగుతోంది.

**రిజర్వాయర్లలో జలకళ**

జూన్ రెండో వారంలో శ్రీశైలం జలాశయంలో 215.81 టీఎంసీల గరిష్ట నీటి నిల్వ సామర్థ్యంలో 56.08 టీఎంసీల నీరు నమోదైంది, 9,601 క్యూసెక్కుల ఇన్‌ఫ్లోతో జలాశయం కళకళలాడుతోంది. నాగార్జునసాగర్‌లో 312.05 టీఎంసీల సామర్థ్యంలో 135.26 టీఎంసీల నీటి నిల్వ ఉండగా, 9,106 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో, 5,117 క్యూసెక్కుల ఔట్‌ఫ్లో నమోదైంది. పులిచింతలలో 24.78 టీఎంసీల నీటి నిల్వ ఉంది. కృష్ణా బేసిన్‌లోని అన్ని రిజర్వాయర్లలో కలిపి 225 టీఎంసీల నీటి నిల్వ ఉండగా గత ఏడాది ఇదే కాలంలో ఇది 164 టీఎంసీలు మాత్రమే ఉంది, ఇది 37శాతం అధిక నీటి నిల్వను సూచిస్తుంది.

**గత సంవత్సరం పంటల సాగు విస్తీర్ణం**

పల్నాడు జిల్లాలో 2023-24 ఖరీఫ్ సీజన్‌లో మొత్తం సాగు విస్తీర్ణం సుమారు 1.76 లక్షల హెక్టార్లుగా నమోదైంది. ఈ సీజన్‌లో ప్రధానంగా సాగు చేయబడిన పంటల్లో వరి 1.07 లక్షల హెక్టార్లు, మొక్కజొన్న 15,000 హెక్టార్లు, పప్పుధాన్యాలు (కంది, పెసర) 12,000 హెక్టార్లు, పత్తి 8,000 హెక్టార్లు, వేరుశెనగ 5,000 హెక్టార్లు. గత ఏడాది ఖరీఫ్ సీజన్‌లో వర్షాభావ పరిస్థితులు, నీటి కొరత కారణంగా సాగు విస్తీర్ణం సాధారణం కంటే 10-15శాతం తక్కువగా నమోదైంది. అయితే ఈ ఏడాది నీటి లభ్యతలో గణనీయమైన మెరుగుదలతో సాగు విస్తీర్ణం 2 లక్షల హెక్టార్లకు పెరగవచ్చని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు.

**2025 ఖరీఫ్ ప్రణాళిక**

రాష్ట్ర వ్యవసాయ శాఖ 2025 ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా 34.26 లక్షల హెక్టార్లలో సాగు, 167.15 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తిని లక్ష్యంగా పెట్టుకుంది. పల్నాడు జిల్లాలో ఈ లక్ష్యాలను సాధించేందుకు వరి సాగును 1.20 లక్షల హెక్టార్లకు, మొక్కజొన్నను 20,000 హెక్టార్లకు, పప్పుధాన్యాలను 15,000 హెక్టార్లకు, పత్తిని 10,000 హెక్టార్లకు, వేరుశెనగను 7,000 హెక్టార్లకు విస్తరించాలని ప్రణాళిక సిద్ధం చేస్తోంది. ఈ ఏడాది ఉద్యానవన పంటలు, చిరుధాన్యాల సాగుకు అధిక ప్రాధాన్యత ఇవ్వనున్నారు. చిరుధాన్యాల విత్తనాలను ఎంపిక చేసిన ప్రాంతాల్లో ఉచితంగా పంపిణీ చేసే కార్యక్రమం ఇప్పటికే ప్రారంభమైంది.

**రాష్ట్ర ప్రభుత్వ ప్రణాళిక**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యవసాయ శాఖతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో తుఫాన్లు వచ్చేలోపు ఖరీఫ్ సాగును పూర్తి చేయడంతోపాటు, ఏడాది పొడవునా మూడు పంటలను పండించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పల్నాడు జిల్లాలో వరి సాగుతోపాటు, ఉద్యానవన పంటలు, చిరుధాన్యాల సాగుపై ప్రత్యేక దృష్టి సారించనున్నారు. ఈ మేరకు వ్యవసాయ శాఖ చిరుధాన్యాల విత్తనాల ఉచిత పంపిణీని ప్రారంభించింది. జిల్లా కలెక్టర్ నరసరావుపేటలో నిర్వహించిన సమీక్షలో పల్నాడు జిల్లాలోని అన్ని గ్రామాలకు త్రాగునీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. సాగునీటి విడుదలలో "వారబందీ" పద్ధతిని అనుసరించాలని సూచించారు, ఇది నీటి లభ్యతను నిర్ధారిస్తుంది. "గత ఏడాది నీటి కొరతతో ఇబ్బందులు పడ్డాం. ఈ ఏడాది జూన్‌లోనే రిజర్వాయర్లు నిండడం, ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టడం ఆనందంగా ఉంది," అని నెకరికల్లు మండలం కుంకులగుంట గ్రామం రైతు వర్ల ఈశరయ్య తెలిపారు. చిరుధాన్యాల విత్తనాల ఉచిత పంపిణీ, ఉద్యానవన పంటల ప్రోత్సాహంతో రైతులు ఆర్థికంగా లాభపడే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. పల్నాడు జిల్లాలో 2025 ఖరీఫ్ సీజన్ రైతులకు కొత్త ఆశలను రేకెత్తిస్తోంది. గత ఏడాది కంటే నీటి లభ్యతలో మెరుగుదల, సాగు విస్తీర్ణంలో పెరుగుదల, ప్రభుత్వం యొక్క ముందస్తు ప్రణాళికలు జిల్లా వ్యవసాయ రంగానికి కొత్త ఊపిరి పోస్తున్నాయి.

## సీఎం రిలీఫ్ ఫండ్ పేద వర్గాలకు అండ

**భట్టిప్రోలు,పెన్ పవర్, జూన్ 14**

ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి భట్టిప్రోలు మండలం భట్టిప్రోలు గ్రామానికి చెందిన దీపాల లక్ష్మి నరసమ్మ ,ఐలవరం గ్రామానికి చెందిన కౌతవరపు వెంకటసుబ్బారావు, దీపాల రామ భద్రావతి లు అనారోగ్యంతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేఇంచు కున్నారు.చికిత్స కోసం అయిన బిల్లుల ను వేమూరు నియోజక వర్గ శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు వారి రిఫరెన్స్ లెటర్ ద్వారా సీఎంఆర్ఎఫ్ కార్యాలయానికి; పంపించారు.తదుపరి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి చెక్కుల రూపంలో దీపాల లక్ష్మి నరసమ్మ కు రూ 94,892 లు కౌతవరపు వెంకటసుబ్బారావు కు రూ 50,000 లు దీపాల రామ భద్రావతి కి రూ 31,278 లు మొత్తం రూ 1,76,170 లు మంజూరు చేసి యున్నారు.మంజూర యిన మొత్తాన్ని వారికి,వారి కుటుంబ సభ్యులకు;చెక్కుల రూపం లో మాజీ మంత్రి,శాసనసభ్యులు ఆనంద బాబు అందించారు.







## జిల్లా కోర్టు భవన సముదాయం బాపట్ల పట్టణంలోనే ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి





**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జూన్ 14**

జిల్లా కోర్టు భవన సముదాయానికి అవసరమైన స్థలాన్ని జిల్లా కలెక్టర్ శనివారం పరిశీలించారు. తూర్పు బాపట్లలో ఖాళీగా ఉన్న 7.5 ఎకరాల ప్రభుత్వ భూమిని పరిశీలించారు. అనంతరం ఇందిరానగర్ లో ఖాళీగా ఉన్న 2.80 ఎకరాల భూమిని పరిశీలించారు. ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములను ప్రభుత్వ అవసరాలకు వినియోగించాలని సూచించారు. ప్రస్తుతం ఉన్న భూమి స్థితిగతులపై ప్రభుత్వానికి నివేదిక పొందుతామన్నారు. ఈ నేపథ్యంలో సంబంధిత దస్త్రాలను పంపాలని రెవెన్యూ అధికారులను ఆయన ఆదేశించారు. ఆయన వెంట బాపట్ల మండల తహసిల్దార్ సలీమా, సర్వేయర్లు వీఆర్వోలు తదితరులు ఉన్నారు.

## రేపు కారంపూడిలో మెగా ఉచిత వైద్య శిబిరం



**పెన్ పవర్ కారంపూడి జూన్14**

పల్నాడు ముఖ్యంగా వెనకబడ్డ ప్రాంతం మాచర్ల నియోజకవర్గం ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని దేశంతో కారంపూడి లో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆదివారం జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రాంగణంలో ఏర్పాటు చేయడం జరిగిందని ప్రముఖ వైద్యులు డాక్టర్ ఉన్నం నాగమల్లికార్జునరావు అన్నారు. శనివారం సాయంత్రం స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ ఆయన మీడియాతో మాట్లాడుతూ గుంటూరు అర్కా హాస్పిటల్, పిడుగురాళ్ల ఉన్నం హాస్పిటల్ వారి సౌజన్యం లో ఉచితంగా అన్ని ఆరోగ్యం సమస్యలకు పరీక్షలు నిర్వహించి .. ఉచితంగా మందులు పంపిణీ చేయనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నరసరావుపేట పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు, మాచర్ల శాసనసభ్యులు జూలకంటి పాల్గొననున్నారు. కారంపూడి, దుర్గి మండలాల ప్రజల సౌలభ్యం కోసం.. ఏర్పాటు చేసిన భారీ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. రోగుల కోసం ఉచిత బస్ సౌకర్యం కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం మధ్యాహ్నం రోగులకు ఉచితంగా భోజనలు కూడా ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమం లో టిడిపి మండల అధ్యక్షుడు గోళ్ళ. సురేష్ యాదవ్,ఎంపీపీ గాడిప్రతి. పూర్ణయ్య, కారంపూడి పట్టణ అధ్యక్షులు బొమ్మిన శేషగిరి, గ్రామ సర్పంచ్ బాలు నాయక్, కటికల. బాలకృష్ణ తోట. నరసింహారావు , తదితరులు పాలుగోన్నారు.

## తల్లికి వందనం పెద్ద ఎత్తున అమలు చేయడం ఆనందకరం

**మాచర్ల జూన్ 14 శనివారం (పెన్ పవర్ న్యూస్ )**

ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ పథకాల్లో కీలక పథకం “తల్లికి వందనం” పెద్ద ఎత్తున అమలు చేయడంతో ముగ్గురు బిడ్డలున్న వారికి సైతం నగదు ఖాతాలో జమ కావడంతో కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి, ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారికి, విద్యాశాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ గారికి, మాచర్ల శాసన సభ్యులు శ్రీ జూలకంటి బ్రహ్మానందరెడ్డి గారికి మాచర్ల పట్టణం లోని8వ వార్డు లోని తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియచేశారు అనంతరం సీఎం చంద్రబాబు నాయుడు గారికి మరియు డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ గారికి మరియు విద్య శాఖ మంత్రి నారా లోకేష్ గారికి,మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవనియులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి గారికి మరియు ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయలు గారి చిత్రపటాలకు పాలాభిషేకం చేయటం జరిగింది ఈ కార్యక్రమంలో మద్దిగాపు చిన్న వెంకట్రామిరెడ్డి గారు మరియు,86బూత్ ఇంచార్జ్ బాదం హనుమంతు రావు, 98బూత్ ఇంచార్జ్ గెలిపోగు మరియదాస్, 62బూత్ ఇంచార్జ్ వంకాయలపాటి రాజీవ్ కుమార్, మరియు టీడీపీ, జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# సీఎం.ఆర్.ఎఫ్ సాయం... వ్యాధిగ్రస్తులకు వరం : ప్రత్తిపాటి

**బాధితులకు రూ.30 లక్షల విలువైన చెక్కులు, ఎల్.ఓ.సీ అందించిన మాజీమంత్రి.**

**పేదల బాధలు తెలిసిన వ్యక్తి కాబట్టే, అధికారంలోకి రాగానే చంద్రబాబు సహాయనిధి పంపిణీని పునరుద్ధరించారు**







**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూన్ 14**

చిలకలూరిపేట : వివిధ రకాల దీర్ఘకాల వ్యాధులు, తీవ్రమైన అనారోగ్య సమస్యలతో బాధపడే పేదల్ని సీఎం.ఆర్.ఎఫ్ సాయం వరంలా ఆదుకుంటోందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. దీర్ఘకాలిక రోగాలు, వ్యాధులతో బాధపడుతున్న 32 మంది వ్యాధిగ్రస్తులు, వారి కుటుంబసభ్యులకు శనివారం ప్రత్తిపాటి తన నివాసంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల్ని అందచేశారు. 32 మందికి రూ.27.76లక్షల చెక్కులు, అత్యవసర వైద్యసేవల నిమిత్తం ఒకరికి 1.75లక్షల విలువైన ఎల్.ఓ.సీని ప్రత్తిపాటి స్వయంగా బాధితులకు అందించారు. చెక్కులు, ఎల్.వో.సీలు అందించిన అనంతరం ఆయన వారితో మాట్లాడి కుటుంబస్థితిగతుల గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత ప్రభుత్వం బటన్ నొక్కుడు ముసుగులో పేదల జీవితాల్ని కోలుకోలేని విధంగా దెబ్బతీసిందన్నారు. ఒకచేత్తో రూపాయి ఇచ్చి మరో చేత్తో వివిధ మార్గాల్లో 10 రూపాయలు లాక్కుందన్నారు. చెత్తపన్ను.. ఇంటిపన్ను....కొళాయిపన్ను... అంటూ ఇష్టానుసారం పన్నులేసి, నిత్యావసరాల ధరల పెంపు, కల్తీమద్యం అమ్మకాలతో పేద, మధ్యతరగతి వర్గాల రక్తం పీల్చిన ఘనత వైసీపీ ప్రభుత్వానికే దక్కిందన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే సీఎం.ఆర్.ఎఫ్ పంపిణీని నిలిపివేసిన జగన్ ,అనారోగ్య సమస్యలతో బాధపడే లక్షలాది పేదలకు నాణ్యమైన కార్పొరేట్ వైద్యసేవలు అందకుండా, వారి ఉసురుపోసుకున్నాడని ప్రత్తిపాటి చెప్పారు. పేదల కష్టం.. వారి బాధలు తెలిసిన వ్యక్తి కాబట్టే, చంద్రబాబు అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి సహాయ నిధి పంపిణీని పునరుద్ధరించారని ప్రత్తిపాటి తెలిపారు. ప్రజలకిచ్చిన హామీల్లో ఏడాదిలోనే 70శాతానికిపైగా కూటమిప్రభుత్వం నెరవేర్చిందని, ప్రధానహామీలైన తల్లికి వందనం, అన్నదాతాసుఖీభవ ఈ నెలలోనే అమలుచేయడం చంద్రబాబు నిబద్ధతకు నిదర్శమని ప్రత్తిపాటి కొనియాడారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, నాయకులు జవ్వాజి మదన్ మోహన్, కామినేని సాయిబాబు, మద్దుమాలా రవి, నాయకులు తదితలున్నారు.

## ఘనంగా గ్రేస్ ఫౌండేషన్ అధినేత షా లెం రాజు పుట్టినరోజు వేడుకలు





**భట్టిప్రోలు,పెన్ పవర్, జూన్ 14**

వేమూరు నియోజకవర్గం భట్టిప్రోలు మండలంలో ని పల్లెటూరు అయిన పల్లికోన గ్రామంలో పెరిగి ప్రస్తుతం గ్రేస్ ఫౌండేషన్ అధినేతగా ఎదిగి అనేక మందికి సహాయం చేస్తూ, ప్రజల అండ దండలు పొందుతూ ముందుకు సాగుతున్న ఖైతేపల్లి షాలెం రాజు వేమూరు నియోజకవర్గం లో నక్కా ఆనందబాబు శాసనసభ్యులుగా విజయానికి కృషి చేసి ఘన విజయాన్ని అందించిన షాలెం రాజు “జన్మదినం మరియు జె.ఆర్.మేనేజ్ మెంట్ సర్వీసెస్, ప్రైవేట్ లిమిటెడ్ కార్యాలయ ప్రారంభోత్సవ సందర్భంగా శనివారం వారి కార్యాలయంలో కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి,కొల్లూరు మండల మాజీ ఎంపీపీ డాక్టర్ కనగాల మధుసూదన ప్రసాద్, అమృతలూరు మండల మాజీ అధ్యక్షులు గొట్టిపాటి భాను గంగాధర్ భట్టిప్రోలు పార్టీ అధ్యక్షులు కుక్కల వెంకటేశ్వరరావు, పల్లి కోన ఎంపీటీసీ దున్న తిరుపతి బాబు, మండవ రామ కోటేశ్వరరావు,డొక్కు శ్రీనివాసరావు,కుంచే వెంకటేశ్వరరావు, కొలుసు పోతురాజు లతో పాటు ఈ కార్యక్రమంలో వేమూరు నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని షాలెం రాజు కు శాలువాలు కప్పి, పూలమాలలతో సత్కరించి,జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## రాజధాని మహిళలపై ఘోరంగా మాట్లాడిన సజ్జల రామకృష్ణారెడ్డి వెంటనే అరెస్టు చేయాలి..

**తెలుగుదేశం పార్టీ జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి రాచకొండ లక్ష్మయ్య ...**



**పెన్ పవర్, గుంటూరు, జూన్. 14**

ఈరోజు గుంటూరు లాడ్జి సెంటర్లు దగ్గర అమరావతి రాజధాని ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఈ సందర్భంగా లక్ష్మయ్య మాట్లాడుతూ రాజధాని అమరావతి కోసం రైతులు స్వచ్ఛందంగా 33 వేల ఎకరాలు ఇవ్వడం జరిగినది మాజీ శాఖల మంత్రి మాజీ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాజధాని ఆడపడుచులని ఆ గౌరవంగా కించపరిచే విధంగా మాట్లాడటం జరిగినది తెలుగింటి ఆడపడుచులను సంకరజాతి అనే పదాన్ని వాడిన దుర్మార్గుడు సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడిన దుర్మార్గమైన చర్య దీన్ని తీవ్రంగా ఖండిస్తూ అతన్ని వెంటనే అరెస్టు చేసి కఠినమైన చర్యలు తీసుకోవాలని ఈ ధర్నా సమర్థంగా పత్రిక పూర్వకంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి హోం మంత్రి వంగలపూడి అనిత కి తెలియజేస్తున్నాను అని తెలుగుదేశం పార్టీ జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి లక్ష్మయ్య అన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న అమరావతి పర్యవేక్షణ అధ్యక్షులు గుజ్జర్లపూడి సురేష్ అమరావతి కార్యశరణ అధ్యక్షులు పువ్వాడ సతీష్ అమరావతి రాజధాని పర్యవేక్షణ అధ్యక్షులు ఆడిటర్ మల్లికార్జున రావు56 వ డివిజన్ ఇన్చార్జి నవీన్ 54వ డివిజన్ ఇన్చార్జి సింధు 53వ డివిజన్ కార్యదర్శి తిరుపతిరావు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని మహిళ ఆత్మహత్య




**వేటపాలెం, పెన్ పవర్, జూన్ 14**

వేటపాలెం మండలం రామన్నపేట పంచాయతీ పరిధిలో ఉన్న బాపయ్య నగర్ నందు ఇంట్లో డొక్కా శ్రావణి అనే మహిళ ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన శనివారం వెలుగు చూసింది. మృతదేహాన్ని గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఎస్సై జనార్ధన్ సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. మృతదేహాన్ని స్థానిక ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## సినీ పరిశ్రమకు పల్నాడు ప్రాంతంలో భూమిని కేటాయించాలి : షేక్ రఫీ అహ్మద్

**మాచర్ల జూన్ 14 శనివారం (పెన్ పవర్ న్యూస్)**

సినీ పరిశ్రమకు అనుకూలమైన పల్నాడు ప్రాంతంలో ప్రభుత్వం భూములు కేటాయించాలని సినీ నటుడు రఫీ అహ్మద్ కోరారు. శనివారం రఫీ విలేకరులతో మాట్లాడుతూ వినుకొండ, మాచర్ల, గురజాల నియోజకవర్గాలలో వేలాది ఎకరాలు మెట్ట భూములున్నాయన్నారు. ఎకరం 8 లక్షల నుండి 20 లక్షల్లో ప్రైవేటు భూములు అందుబాటులో ఉంటాయన్నారు. నియోజకవర్గ కేంద్రమైన మాచర్ల నుంచి నాగార్జునసాగర్ మధ్యలో వేలాది ప్రభుత్వ భూములు ఉన్నాయని, ప్రభుత్వ భూములను సినీ స్టూడియోలకు కేటాయింనట్లయితే సినీ పరిశ్రమలు ఏర్పాటుకు ముందుకు వస్తాయన్నారు. పర్యాటక రంగానికి ప్రభుత్వం పారిశ్రామిక స్టేటస్ ఇచ్చిందని, నాగార్జునసాగర్ ప్రపంచ పర్యాటక కేంద్రం త్వరలో సాగర్ లో విమానాశ్రమం నిర్మించబోతున్నారన్నారు. అదేవిధంగా ఈ ప్రాంతంలో ఉన్న ఎత్తిపోతల జలపాతం సుందరమైన దృశ్యమని, గతంలో ఇక్కడ అనేక చిత్రాలు నిర్మించి నట్లు తెలిపారు. బోట్ షికారుకు అనుపు అనువైన లొకేషన్ నని, మాచర్ల చెన్నకేశవ స్వామి దేవాలయం, వ్యవసాయ రంగంలో నాగార్జునసాగర్ కుడి కాలువ నీటితో వరి పండించే భూములు షూటింగ్ కు అనువైన ప్రాంతమని, చిత్ర పరిశ్రమకు కావలసిన భూములు కేటాయించితే పల్నాడు ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. సినీ పరిశ్రమకు అనుకూలమైన ప్రాంతంగా పల్నాడు ఉందని, జరిగితే వేలాది మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కలుగుతాయన్నారు. విషయాన్ని ప్రభుత్వం గమనించాలని, విషయంపై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుకు వినతిపత్రం అందజేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.



## నరసరావుపేట పట్టణంలో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్



**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి జూన్ 14 :**

నరసరావుపేట మున్సిపాలిటీ పరిధిలో వర్షాకాలం ప్రారంభమవుతున్న దశలో పౌరుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని మున్సిపల్ కమిషనర్ జశ్వంత్ రావు ఆదేశాల మేరకు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం చేపట్టారు. బ్లైండ్ హైస్కూల్ ప్రాంగణంలో చెట్లు అధికంగా ఉండటం వల్ల ఆకులు రాలిపడి పరిసర ప్రాంతం అపరిశుభ్రంగా మారిందనే నివేదికల నేపథ్యంలో మున్సిపల్ కమిషనర్ తక్షణమే స్పందించారు. వర్షాకాలంలో నీటి నిల్వల ద్వారా వ్యాధులు ప్రబలే అవకాశాన్ని నివారించేందుకు ముందస్తుగా స్పెషల్ పారిశుధ్య కార్యక్రమాన్ని నిర్వహించాలని కమిషనర్ ఆదేశించారు. కమిషనర్ ఆదేశాల మేరకు శానిటరీ ఇన్‌స్పెక్టర్ రమాదేవి స్పందించి ప్రత్యేక బృందాన్ని నియమించి బ్లైండ్ హైస్కూల్ ప్రాంగణంలో శుభ్రత కార్యక్రమాలు చేపట్టారు. చెట్ల నుండి రాలిన ఆకుల వ్యర్థాలను సకాలంలో తొలగించడం వంటి పనులు చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించిన రమాదేవి మాట్లాడుతూ వర్షాకాలంలో మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధుల నివారణకు ముందస్తు శుభ్రతే మార్గమ్ అని చెప్పారు. ఈ స్పెషల్ పారిశుధ్య కార్యక్రమంలో శానిటరీ మేస్త్రీలు వీరబాబు, ఏసోబు, పాల్గొన్నారు. ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని విద్యార్థులు, సిబ్బంది ప్రశంసించారు. భవిష్యత్తులో కూడా మున్సిపాలిటీ వారు తరచూ ఈ రకమైన శుభ్రత కార్యక్రమాలు నిర్వహించాలని వారు కోరారు.



## ఆరోగ్యాన్ని కాపాడడంలో యోగా ఎంతో అవసరం

### డి ఎల్ డి ఓ శ్రీనివాసులు రెడ్డి





**చంద్రశేఖరపురం, పెన్‌పవర్ జూన్ 14**

శారీరక మానసిక ఆరోగ్యాన్ని కాపాడడంలో యోగా ప్రముఖ పాత్ర పోషిస్తుందని డి ఎల్ డి ఓ శ్రీనివాసులు రెడ్డి అన్నారు అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమంలో భాగంగా స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో అధికారులు యోగాసనాలు చేశారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నిత్యము యోగాసనాలు , ప్రాణాయామం, ధ్యానం చేయడం ద్వారా మనిషికి శక్తి శాంతి స్థిరత లభిస్తాయని తెలిపారు యోగాసనాలు చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చు అని యోగాతో శరీరానికి మనసుకు ఒత్తిడి తగ్గి ఆధ్యాత్మిక చైతన్యం కలుగుతుందని ప్రతిరోజు ఉదయం పూట అరగంట యోగా చేస్తే అధిక రక్తపోటు మధుమేహం మానసిక ఆందోళనలు వంటి అనేక జీవనశైలి రుగ్మతలను నివారణకు ఉపయోగపడుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎంపిడిఓ ఎల్ బ్రహ్మయ్య, కార్యాలయ సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## షేక్ కరిష్మా, మొహమ్మద్ షఫీ ఉల్లా లకు ఆర్థిక సహాయం అందజేస్తున్న షేక్ నాగుల్ మీరా మరియు కమిటీ ప్రతినిధులు





**విజయవాడ రూరల్, పెన్ పవర్, జూన్ 14:**

విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం కండ్రిక మెయిన్ రోడ్డు లో గల ఆజాద్ ముస్లిం కమిటీ కార్యాలయంలో ఆజాద్ ముస్లిం కమిటీ ఏపీ ప్రతినిధుల సహకారంతో 42 వ నెల సేవా కార్యక్రమంలో భాగంగా కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు %ఖఈ% కాలేషా ఆధ్వర్యంలో మైలవరం నియోజకవర్గానికి చెందిన షేక్ కరిష్మా కు , పశ్చిమ నియోజకవర్గానికి చెందిన మొహమ్మద్ షఫీ ఉల్లా కు ఆజాద్ ముస్లిం కమిటీ రాష్ట్ర అధ్యక్షులు షేక్ నాగుల్ మీరా మరియు కమిటీ ప్రతినిధులు వారు ఇరువురికి ఆర్థిక సహాయం 9000 రూపాయలు అందజేయడం జరిగింది అనంతరం ఆజాద్ ముస్లిం కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ నాగుల్ మీరా మాట్లాడుతూ ఒక్కొక్క నెల ఒక్కొక్క నియోజకవర్గంలో సేవా కార్యక్రమంలో భాగంగా ఈరోజు కమిటీ ప్రతినిధులు అందరి సహకారంతో ఈ సేవా కార్యక్రమం చేయడం జరిగింది. చెప్పిన మాట మేరకు మొహమ్మద్ షఫీ ఉల్లా కు హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం 4500 రూపాయలు పెళ్లి ఖర్చుల నిమిత్తం షేక్ కరిష్మా అనే సోదరీమణి కి 4500 రూపాయలు అంద చేయటం జరిగింది ఈ చేసేటువంటి సేవా కార్యక్రమాలలో ప్రతి ఒక్కరూ కమిటీలో జాయిన్ అయి తద్వారా పేద ముస్లింలకు వారి కుటుంబాలకు ఏదో ఒక రకంగా సహాయం చేసి వారి కుటుంబాలకు అండగా ఉండే దానికి మీరందరూ ముందుకు రావాలని ఇలాంటి మంచి కార్యక్రమాల్లో మీరందరూ భాగస్వాములు అవ్వాలని మనసారా కోరుకుంటూ మీ అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ ప్రతి ఒక్కరు కమిటీలు బాధ్యతలు తీసుకున్న వారందరూ వారి వారి నియోజకవర్గాలలో డివిజన్లో పేద ముస్లింలను గుర్తించి కమిటీ దృష్టికి తీసుకురావాలని కోరారు కమిటీ ప్రతినిధులు అందరితో మాట్లాడి ఏదో ఒక నెల వారికి కూడా సహాయం అందజేసే విధంగా ఆజాద్ ముస్లిం కమిటీ ఏపీ ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఆజాద్ ముస్లిం కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మౌలానా షేక్ సాజిద్ అలీ , కమిటీ రాష్ట్ర సహాయ కార్యదర్శి షేక్ మస్తాన్ , 61,64 డివిజన్ ప్రధాన కార్యదర్శులు ఎండి రఫీ, ఎండి ఆరిఫ్ ,59వ డివిజన్ ఉపాధ్యక్షులు నాగుల్ మీరా, 64 డివిజన్ సహాయ కార్యదర్శి ఎండి జానీ, స్థానిక పెద్దలు షేక్ హసన్ తదితర కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# మిట్టపాలెంలో వైభవంగా సీతారాముల కళ్యాణం వేడుకలు









**చంద్రశేఖరపురం, పెన్ పవర్ జూన్ 14**

చంద్రశేఖరపురం మండలంలోని మిట్టపాలెం గ్రామంలో రామాలయం ఆలయంలో శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని సీతారాముల కళ్యాణ మహోత్సవం వేడుకలను ఆలయ కమిటీ నిర్వాహకులు ఘనముగా నిర్వహించారు సీతారామ లక్ష్మణ ఆంజనేయస్వాముల విగ్రహాలకు పట్టు వస్త్రాలు, ఆభరణాలు, పూలమాలలతో అలంకరించారు సీతారామ కళ్యాణ మహోత్సవ కార్యక్రమమునకు శ్రీ నారాయణస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ పాములపాటి మాధవ ప్రసాద్ దంపతులు కళ్యాణం చేసినారు అర్చకులు మంకాల శివ ప్రసాద్ శర్మ వేదమంత్రాలు మంగళ వాయిద్యాల నడుమ సీతారామ కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు కమనీయ సీతారామ కళ్యాణ మహోత్సవంను వీక్షించేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు అనంతరం అర్చకులు భక్తులకు పూజలు నిర్వహించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వడపప్పు పానకం పంపిణీ చేశారు అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు రామాలయ కమిటీ చైర్మన్ చలువాది తిరుపతయ్య కమిటీ సభ్యులు ఆహ్వానం మేరకు సీతా రాముల కళ్యాణ కళ్యాణ ఘట్టాన్ని వీక్షించేందుకు శ్రీ నారాయణస్వామి దేవస్థానం వ్యవస్థాపక అధ్యక్షులు కొమ్మినేని చిన్న ఆదినారాయణ, శ్రీ నారాయణ స్వామి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహబాబు, కోవిలంపాడు ఉప సర్పంచ్ తీకెనం బాబురావు, టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు ఆమడసాని బాలకేశవరెడ్డి, నీటి సంఘం అధ్యక్షులు దొనపాటి మోహన్ రెడ్డి, శ్రీ నారాయణ స్వామి దేవస్థానం మాజీ కమిటీ సభ్యులు పాలపర్తి నారాయణరావు, కొమ్మినేని వెంకట్రావు,చావా సుబ్బయ్య, పోలవరపు గురవయ్య, మాజీ సర్పంచ్ వాడకొప్పుల విజయమ్మ సత్యం, కేశవరెడ్డి, నాయుడు తిరపతయ్య, పాములపాటి లక్ష్మీ నరసయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# యోగాతోనే ఆరోగ్యం

### తహసీల్దార్ వెంకటేశ్వరరావు





**పుల్లల చెరువు పెన్ పవర్ జూన్ 14**

ఆరోగ్యమే మహాభాగ్యం అని శారీరక, మానసిక ఆరోగ్యాన్ని సాధించడంలో యోగా కీలకపాత్ర పోషిస్తోందని తహసిల్దార్ వెంకటేశ్వరావు అన్నారు. జూన్ 21న విశాఖపట్నంలో జరుగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జయప్రదం చేయాలని అన్నారు. తహశీల్దార్ గ్రామ హెల్త్ సబ్ సెంటరులో యోగాసనాలు, ప్రాణాయామం, సూర్య నమస్కారాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక జీవనశైలిలో ఉత్పన్నమవుతున్న ఒత్తిడిని తగ్గించడంలో యోగా అమోఘమైన ఆయుధం. ప్రతి ఒక్కరూ యోగా సాధనను తమ దైనందిన జీవన భాగంగా చేసుకోవాలని అన్నారు. యోగ ద్వారా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతతను పొందవచ్చని, దీర్ఘకాలిక వ్యాధులు తగ్గుతాయని, మధుమేహం, రక్తపోటు వంటి రోగాలపై అదుపు సాధ్యమవుతుందని తెలిపారు. కరోనా వంటి అంటువ్యాధులు దరిచేరకపోవడానికి యోగా ఎంతో సహాయపడుతుందన్నారు. జూన్ 21న యోగాంధ్ర కార్యక్రమాన్ని సామూహికంగా నిర్వహించి రికార్డులు సృష్టించాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన యోగా పోర్టల్‌లో ప్రతి ఒక్కరు తమ పేరును నమోదు చేసుకోవాలన్నారు. ఈ ఏడాది ఒకే ప్రపంచం ఒకే ఆరోగ్యం నినాదంతో యోగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్టు వివరించారు. ప్రజలంతా యోగా ప్రాముఖ్యతను గుర్తించి దీన్ని తమ జీవనశైలిలో భాగంగా చేసుకోవాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో వి.ఆర్.ఓలు, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వైసిపి నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరిక

### ఆహ్వానించిన కొండేపి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి శ్రీపతి సతీష్

### జరుగుమల్లి పొన్నలూరు మండలాల్లో విస్తృత పర్యటన

**బ్యూరో పెన్ పవర్, ప్రకాశం జూన్ 14**

కాంగ్రెస్ పార్టీ బలోపేతంలో భాగంగా కొండేపి నియోజకవర్గ ఇన్చార్జి శ్రీపతి సతీష్ జరుగుమల్లి పొన్నలూరు మండలాల్లో విస్తృతంగా పర్యటించి వైసీపీ నాయకులైన చెన్నారెడ్డి వెంకటేశ్వర్లను,వైసిపి దళిత నాయకులైన రాఘవలను కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాబోవు వారం రోజుల్లో కాంగ్రెస్ పార్టీలోకి వైసిపి నేతలు అనూహ్యంగా





చేరబోతున్నారని సతీష్ తెలిపారు. చేరిన నేతలు మాట్లాడుతూ తాము కాంగ్రెస్ పార్టీలో 35 సంవత్సరాలు కీలకంగా పనిచేశామని రాజశేఖర్ రెడ్డి మరణం అనంతరం వైసీపీలోకి వెళ్ళామని కానీ అక్కడ గౌరవం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ శక్తి వంచన లేకుండా కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి తిరుగులేని శక్తిగా నిలుపుతామని నేతలు తెలిపారు.

## ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు బెడ్లు పంపిణీ









**పెద్దదోర్నాల పెన్ పవర్ జూన్ 14**

మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో వైఎస్సార్సీపీ టీయూసీ నాయకుడు మరియు సేఫ్టీ డ్రైవర్ అధ్యక్షుడు షేక్ షేక్షావలి 34 వ జన్మదినాన్ని రోగులకు బెడ్లు 35మందికి శనివారం పంపించేశారు. ఈ సందర్భంగా ఎప్పుడు ఎవరు సహాయం కోరినా ముందుంటూ, వితంతువులకు, మరణించిన వారి కుటుంబాలకు దహన సంస్కారాల కోసం ఆర్థిక సహాయం అందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. అలాంటి సేవామూర్తికి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విజయ్. షేక్ పీరా. దుర్గ. గౌతమ్. షేక్ బాషా. తోటి స్నేహితులు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# 33వ వార్డ్‌లో అంతర్జాతీయ "యోగాంధ్ర"పై అవగాహన కార్యక్రమం



**కావలి పెన్ పవర్- జూన్ 14**

కావలి శాసనసభ్యులు దగ్గుమాటి వెంకట కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు శనివారం 33 వార్డ్ సచివాలయంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కంచర్ల కళ్యాణ్ చక్రవర్తి (చక్రి) ఆధ్వర్యంలో యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా యోగ పై అవగాహన కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కంచర్ల కళ్యాణ్ చక్రవర్తి (చక్రి) మాట్లాడుతూ యోగా అనేది శారీరక, మానసిక ఆరోగ్యానికి ఉపయోగపడే ఒక సాధన. ఇది శ్వాస వ్యాయామాలు, భంగిమలు, ధ్యానం కలయిక. యోగా మానసిక ప్రశాంతత, ఒత్తిడి తగ్గింపు, శారీరక దృఢత్వానికి సహాయపడుతుంది అన్నారు. ప్రతి ఒక్కరూ నిత్యం యోగా సాధకులు గా మారి వారి ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు పట్నం శివ, సాధు శ్రీధర్, గటం శ్రీను, గురుజల

పెన్ పవర్
నెల్లూరు | తిరుపతి | చిత్తూరు

# నాడు జగన్ పాలనలో అరాచకం తప్ప అభివృద్ధి లేదు

## – నేడు చంద్రబాబు, రాష్ట్రాన్ని అరాచకం నుండి అభివృద్ధి వైపు నడిపించారు –చేజర్ల వేంకటేశ్వర రెడ్డి.

**నెల్లూరు ,పెన్ పవర్ – ప్రతినిధి జూన్ 14**

రాష్ట్రంలో చంద్రబాబు నాయకత్వములో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఈ నెల 12 వ తేదీకి ఏడాది పూర్తి చేసుకొంది. ఈ ఏడాది కూటమి పాలనలో , కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అరాచకం వైపు నుండి అభివృద్ధి వైపు నడిపించింది అని తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వేంకటేశ్వర రెడ్డి అన్నారు. శనివారం కోవూరు లోని తన కార్యాలయం లో ఏర్పాటు చేసిన పత్రికా విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ నాడు జగన్ పాలనలో అస్తవ్యస్తమైన సకల వ్యవస్థలను చంద్రబాబు నాయుడు గాడిలో పెట్టారు. ప్రజల ఆస్తులకు రక్షణ లేకుండా చేసిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేసి ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించారు అని జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని అప్పులు పాలు చేసి పోయినా, ఈ ఏడాది పాలనలో చంద్రబాబు నాయుడు తన కున్న అపారమైన అనుభవంతో రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారు అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం మేరకు అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలోని వృద్దులు, వితంతువుల, వికలాంగుల పెన్షన్లు వెయ్యి రూపాయలు పెంచారు.జగన్ మోహన్ రెడ్డి పెన్షన్ వెయ్యి రూపాయలను దశల వారీగా ఐదు సంవత్సరాల లో వెయ్యి పెంచితే,చంద్రబాబు నాయుడు ఒకే సారి వెయ్యి పెంచారు అని నాడు కుటుంబంలో ఎంతమంది పిల్లలు చదువుకుంటున్న జగన్ మోహన్ రెడ్డి ఒక్కరికే అమ్మవడి ఇచ్చారు.నేడు చంద్రబాబు నాయుడు కుటుంబంలోఎంతమంది చదువుకుంటున్న చదువుకుంటున్న అందరికీ



అమ్మకి వందనం ఇచ్చారు అన్నారు. నాడు వైసిపి ప్రభుత్వం లో ఒక్క టీచర్ పోస్ట్ కూడా భర్తీ చేయలేదు నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 16,347 టీచర్ పోస్టులు భర్తీ కోసం మెగా డి ఎస్ సి నిర్వహిస్తుంది అని నాటి వైసిపి ప్రభుత్వం లో రాష్ట్రంలోని రోడ్లు అన్ని గుంతలమయం అయ్యి ప్రయాణాలు చేయడానికి ఇబ్బందిగా ఉండగా,కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలో రూ.1200 కోట్లు ఖర్చు చేసి 20 వేల కిలోమీటర్ల రోడ్లు బాగు చేసింది అన్నారు. పేదల ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లు ను వైసిపి ప్రభుత్వం మూసివేస్తే,కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలో 203 అన్న క్యాంటీన్లు ప్రారంభించి పేద వారి ఆకలి తీరుస్తుంది అన్నారు. రాజధాని అమరావతి కి కేంద్రం నుండి 15 వేల కోట్లు తీసుకొచ్చి,రాజధాని పనులు పునః ప్రారంభించింది, కేంద్ర సహకారంతో విశాఖ రైల్వే జోన్ సాధించడంతో పాటు విశాఖ ఉక్కు కర్మాగారం కొరకు ప్రత్యేక ప్యాకేజీ ని సాధించింది. నాడు వైసిపి పాలనలో వారి వేధింపులు తాళలేక, పారిశ్రామిక వేత్తలు రాష్ట్రం వదిలి వెళ్లిపోగా చంద్రబాబు నాయుడు కృషితో దాదాపు గా 9.5 లక్షల పెట్టుబడులు పెట్టడానికి పరిశ్రమక వేత్తలు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందాలు చేసుకున్నారు.వీటి వలన దాదాపు ఐదు లక్షల మందికి ఉద్యోగ ఉపాధి కల్పన జరుగుతుంది అన్నారు. గతం లో ధాన్యం తొలిన రైతలకు ఆరు నెలలకు కూడా వారి ఖాతాలలో నగదు జమ అయ్యేది కాదు.నేడు చంద్రబాబు గారు ముఖ్యమంత్రి అయిన తరువాత ధాన్యం తోలిన 24 గంటల్లోనే రైతుల ఖాతాలలో ప్రభుత్వం నగదు జమ చేసింది అని 2047 నాటికి రాష్ట్రాన్ని దేశంలోనే అగ్ర రాష్ట్రంగా తీర్చి దిద్దేందుకై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రణాళికలు రూపొందించి వాటిని అమలు చేస్తున్నారు.వారి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి వైపు పరుగులు పెడుతుంది అన్నారు.

# పెళ్లి కానుక అందజేసిన జనసేన నాయకుడు

## జనసేన రాష్ట్ర నా సేన కోసం నా వంతు కమిటీ మెంబర్ బోగినేని కాశీరత్తయ్య....



**సీతారాంపురం పెన్ పవర్–జూన్ 17**

సీతారామపురం మండలం మారంరెడ్డి పల్లి పంచాయతీ కి చెందిన . జనసేన నాయకుడువడ్డేపల్లి శ్రీనివాసులు సోదరి వడ్డేపల్లి స్వప్న గారి పెళ్లి కి శ్రీనివాసులు గారు నా సేన కోసం నా వంతు రాష్ట్ర కమిటీ మెంబర్ జనసేన ఉదయగిరి నియోజకవర్గ నాయకుడు భోగినేని కాశీ రావు గారిని మాకు కొంచెం ఆర్థిక సహకారం అందించండి అని కోరగా, ఆయన పెళ్లి ఖర్చులకు 5000 రూపాయలు సహకారం అందించారు.. ఈ అమౌంట్ ను జనసేన వీర మహిళ భోగినేని సులోచనమ్మ గారు, జనసేన నాయకుడు భోగినేని కాశిరత్తయ్య (గాంధీ) లు పెళ్లి కూతురు స్వప్న చేతికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కరుణాకర్ రెడ్డి గారు, కొత్త జగదీష్, వడ్డే పల్లి శ్రీనివాసులు, నవీన్ . తోట మనోజ్. తదితరులు పాల్గొన్నారు.

# ఏఎంజి పాఠశాలలో మాక్ యోగా డే

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూన్ 14**

చిలకలూరిపేట : స్థానిక ఏఎంజీ పాఠశాల క్రీడా ప్రాంగణంలో పల్నాడు జిల్లా కలెక్టర్ మరియు మండల విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు ఏడవ వార్డు సచివాలయ సిబ్బంది పర్యవేక్షణలో యోగా డే నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు పాఠశాల సిబ్బంది పాల్గొనడం జరిగినది యోగా వలన కలిగే ప్రయోజనాలు ఏఎంజీ వ్యాయామ ఉపాధ్యాయులు రాజు వివరించి అందరితో యోగాసనాలు చేయించారు అలాగే ఈనెల 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం అందరూ పాల్గొని యోగాతో జీవితాలను ఆరోగ్యంగా చేసుకోవాలని సచివాలయ అడ్మిన్ సాగర్ బాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కే కృపాదానం , సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.





# కావలి రెడ్ క్రాస్‌కు రాష్ట్రస్థాయి అవార్డుల పంట

## ప్రపంచ రక్తదాతల దినోత్సవ పురస్కారాలు అందజేసిన ఆరోగ్యశాఖ మంత్రి




**కావలి పెన్ పవర్ – జూన్ 14**

ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని రెడ్ క్రాస్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో, గుంటూరులోని భారతీయ విద్యా భవన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రక్తసేకరణలో ప్రతిభ చూపిన పలు రెడ్ క్రాస్ శాఖలకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖమాత్యులు సత్యకుమార్ యాదవ్ పురస్కారాలు అందజేశారు. 2023–24, 2024–25 సంవత్సరాలకు గాను కావలి రెడ్ క్రాస్ రక్త కేంద్రం ద్వారా నిర్వహించిన శిబిరాలకు 5 అవార్డులు లభించాయి. 2023–24 సంవత్సరంలో ఒక్కరోజులో అత్యధిక సంఖ్యలో రక్తదాతలను సమీకరించి రాష్ట్ర స్థాయిలో ప్రథమస్థానం పొందిన సేవియర్స్ వాలంటరీ ఆర్గనైజషన్ ( టీం సేవియర్స్ ) అధ్యక్షుడు నల్లిపోగు ప్రణీత్ రాష్ట్ర మంత్రి నుండి పురస్కారం అందుకున్నారు. 2024–25 సంవత్సరంలో ఒక్కరోజులో అత్యధికముగా రక్తదాతల సమీకరణలో ద్వితీయ స్థానం సాధించిన ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ( ఐ యం ఏ ) తరపున డాక్టర్ టి రమ్య పురస్కారం అందుకున్నారు. 2024–25 సంవత్సరంలో విద్యాసంస్థలలో అత్యధిక సంఖ్యతో శిబిరం నిర్వహించి ప్రథమస్థానం సాధించిన విశ్వోదయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ తరపున ఆ సంస్థ పరిపాలనాధికారి కె రామకృష్ణ పురస్కారం అందుకున్నారు. 2023–24, 2024–25 సంవత్సరాల రక్తసేకరణలో కావలి రెడ్ క్రాస్ రక్తకేంద్రం నాన్ మునిసిపల్ కార్పొరేషన్ ప్రాంతాలలో ప్రథమ స్థానం సాధించగా కావలి రెడ్ క్రాస్ చైర్మన్ డి రవిప్రకాష్, కోశాధికారి ఆరికట్ల మధుసూదనరావులు రాష్ట్ర మంత్రి చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు. కావలి వంటి చిన్న పట్టణంలో రక్తదాన ఉద్యమంలో కీలక పాత్ర వహిస్తున్న కావలి రెడ్ క్రాస్ ను పలువురు వక్తలు అభినందించారు. రెడ్ క్రాస్ రాష్ట్ర చైర్మన్ వై డి రామారావు, ప్రధాన కార్యదర్శి ఏ కె పరిడా, కోశాధికారి పి రామచంద్రరాజు తదితరులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో కావలి రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ కె హరినారప రెడ్డి, జిల్లా పాలకమండలి సభ్యులు కలికి శ్రీహరి రెడ్డి పాల్గొన్నారు. వరుసగా 8 సంవత్సరాలు ప్రథమ స్థానంలో కావలి రెడ్ క్రాస్ నిలవడానికి సహకరించిన కావలి ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, విద్యాసంస్థలకు, రెడ్ క్రాస్ రాష్ట్ర నాయకత్వానికి కావలి రెడ్ క్రాస్ చైర్మన్ డి రవిప్రకాష్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# "తల్లికి వందనం"పథకం విద్యార్థులకు ఒక వరం"

## మండల టిడిపి కన్వీనర్ కప్పా ప్రభాకర్ రాజు.....



**సీతారాంపురం పెన్ పవర్ జూన్ 17**



స్థానిక తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో జరిగిన తల్లికి వందనం విజయవంతమైన సందర్భంగా కూటమి నాయకులు ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ. నియోజకవర్గ ఎమ్మెల్యే కాకర్ల సురేష్ గారి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. భావితరాల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని సీతారాంపురం మండల టిడిపి కన్వీనర్ కప్పా ప్రభాకర్ రాజు హర్షం వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీల మేరకు పథకాన్ని అమలు చేసిన కూటమి ప్రభుత్వం. ఎంత మంది పిల్లలు ఉంటే అంత మంది పిల్లలకు పథకం అమలు. పాఠశాలలు ప్రారంభమైన రోజు విద్యార్థుల తల్లిదండ్రుల అకౌంట్లోకి నగదు జమ కావడం ఎంతో అభినందనీయం అని అన్నారు. మండల క్లస్టర్ ఇంచార్జ్ వెంగలశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి మంత్రివర్యులు యువనేత నారా లోకేష్ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చినటువంటి హామీలను అమలుచేసి పిల్లల భవిష్యత్తును బంగారు బాట చేయాలని తల్లిదండ్రులు తమ పిల్లలను చదివించుకునేందుకు ఇబ్బంది పడకుండా తల్లికి వందనం 11 ద్వారా ప్రతి విద్యార్థికి. మరియు కుటుంబంలో ఎంతమంది ఉంటే అంతమందికి 13000 వారి తల్లి బ్యాంక్ అకౌంట్లో జమ చేయడం ఎంతో హర్షించదగ్గ విషయమని కొనియాడారు. కార్యక్రమంలో మాజీ మండలాధ్యక్షుడు సోమనబోయిన రాజశేఖర్. తెలుగు యువత నాయకుడు సింగాల నాగేశ్వరరావు. జిల్లా ఎస్సీ సెల్ కార్యనిర్వాహక అధికార ప్రతినిధి గుర్రం జాషువా ఇజ్రాయిల్. దేవర వెంకటేశ్వర్లు మహా లక్ష్మయ్య. శేఖర్. తోట ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు..

# చంద్రబాబు - పవన్ నాయకత్వంలో తిరుగులేని అభివృద్ధి

**పార్టీకోసం కష్టపడే వారికే పదవులు అనడానికి హరిబాబే నిదర్శనం**

**కేంద్రమంత్రిగా పెమ్మసాని రాష్ట్రాభివృద్ధితో పాటు, గుంటూరుజిల్లా ప్రగతికి కృషిచేస్తున్నారు.**

**వడ్రాణం హరిబాబు ప్రమాణస్వీకారోత్సవంలో మాజీమంత్రి ప్రత్తిపాటి**








**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూన్ 14**

పార్టీకోసం కష్టపడే నాయకులు, కార్యకర్తలకు తగిన ప్రాధాన్యత, పదవులు లభిస్తాయి అనడానికి వడ్రాణం హరిబాబే నిదర్శనమని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. శనివారం గుంటూరులో జరిగిన గుంటూరు జిల్లా కో ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ (జీ.డీ.సీ.ఎమ్.ఎస్) ఛైర్మన్ వడ్రాణం హరిబాబు పదవీప్రమాణ స్వీకారోత్సవంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తో కలిసి ప్రత్తిపాటి పాల్గొన్నారు. కష్టకాలంలో హరిబాబు పార్టీకోసం కష్టపడ్డారు కాబట్టే, హరిబాబుకు తగిన గుర్తింపు లభించిందని, గతంలో కంటే టీడీపీలో పదవులు ఆశించేవారి సంఖ్య పెరిగిందని ప్రత్తిపాటి చెప్పారు. ప్రజాభిప్రాయం ప్రకారమే పదవులు ఇస్తామని ఇప్పటికే అధినేత చంద్రబాబు, యువనాయకుడు లోకేశ్ స్పష్టం చేశారన్నారు. వ్యక్తిగత ప్రయోజనాల కంటే, ప్రస్తుతం టీడీపీ నాయకత్వం రాష్ట్రానికి ఎంతో అవసరమనే వాస్తవాన్ని ప్రతి ఒక్కరూ గ్రహించాలని ప్రత్తిపాటి సూచించారు. గుంటూరు ఎంపీ, కేంద్ర సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ రాష్ట్రాభివృద్ధితో పాటు, జిల్లా అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని ప్రత్తిపాటి కొనియాడారు. శంకర్ విలాస్ ఆర్వోబీ సహా పలు ప్రధాన ఆర్వోబీల నిర్మాణానికి పెమ్మసాని విశేష కృషిచేశారన్నారు. తనను గెలిపించిన గుంటూరు ప్రజల రుణం తీర్చుకోవడానికి పెమ్మసాని ఎంతో కృషి చేస్తున్నారని ప్రత్తిపాటి తెలిపారు.

# యోగాంధ్రలో సంస్థల నుంచి పెద్ద ఎత్తున ఉద్యోగులు, విద్యా సంస్థల్లోని విద్యార్థులు భాగస్వాములు కావాలి






- యోగాపై సమాచారం ఇచ్చేందుకు హెల్ప్ డెస్క్ ఏర్పాటు
- జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్

**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్, విశాఖపట్నం, జూన్ 14** :అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జూన్ 21వ తేదీన నగరంలో భారత ప్రధాన మంత్రి నరేంద్రమోడి పాల్గొనే యోగా కార్యక్ర మంలో కేంద్ర ప్రభుత్వ సంస్థలు, పారిశ్రామిక సంస్థలు భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ పిలుపునిచ్చారు. ఆయా సంస్థల నుంచి పెద్ద ఎత్తున ఉద్యోగులు, విద్యా సంస్థల్లోని విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. నగరంలోని కేంద్ర ప్రభు త్వ, పారిశ్రామిక సంస్థల ప్రతినిధులతో యోగాం ధ్ర కార్యక్రమంపై జిల్లా కలెక్టర్ శనివారం కలెక్టర్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. తమ సంస్థల తరపున యోగా దినోత్సవంలో ఎందరు, ఏయే ప్రదేశాల్లో పాల్గొంటారనే సమా చారాన్ని జిల్లా యంత్రాంగానికి అందజేయాలని కోరారు. అన్ని కేంద్ర సంస్థలు, పరిశ్రమలు తమ పరిధిలో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సహకరించాలన్నారు. తమ సంస్థల ఆవరణల్లో అందుబాటులో ఉన్న ప్రదేశాల్లో యోగ దినోత్సవం నిర్వహిస్తున్నామని పోర్టు ట్రస్టు, స్టీల్ ప్లాంటు, హెచ్.పి.సి.ఎల్., కోరమాం డల్, దివీస్, ఐ.ఐ.ఎం. రైల్వే ప్రతినిధులు తెలిపారు. యోగా దినోత్సవంలో పాల్గొనే వారందరికీ టీ షర్టులు, మేట్‌లు జిల్లా యంత్రాం గం తరపున అందజేస్తామని కలెక్టర్ చెప్పారు. యోగ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన వారికి మరుగుదొడ్లు అందుబాటులో వుండేం దుకు వీలుగా బీచ్ రోడ్డులో వున్న రెస్టారెంట్‌లు, హెూటళ్ల యాజమాన్యాలతో మాట్లాడి ఆరోజుకు ప్రజలు వినియోగించేందుకు అనుమతించేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వాణిజ్య పన్నులు, ఆహార భద్రత శాఖల అధికారులను ఆదేశించారు.యోగ కార్యక్రమంలో పాల్గొనదల చిన వారికి అవసరమైన సమచారం అందజేసేం దుకు సాగరిక కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేస్తున్నామని, దీనిపై సమాచారం కోసం ఈ హెల్ప్ డెస్క్ కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చన్నారు. 0891-2942015, 2942040, 2942044, 2942055 ల్యాండ్ లైన్ నెంబర్లకు ఫోన్ చేస్తే సమాచారం అందజేస్తారని పేర్కొన్నారు.

## జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ చైర్మన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన అరుకు ఎంపీ డాక్టర్ గుమ్మతనూజరాణి



**స్టాప్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్త వీధి,పెన్ పవర్,జూన్ 14:**అరుకు లోకసభ సభ్యురాలు డాక్టర్ గుమ్మ తనూజరాణి జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ (ఎన్ సి ఎస్ టీ) చైర్మన్ అంటార్ సింగ్ ఆర్యను న్యూఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిసి, ఆదివాసీ గిరిజన ప్రాంతాలలో ఎదురవుతున్న కీలక సమస్యలను వివరంగా విన్నవించారు.ఈ సందర్భంగా ఆమె, ప్రత్యేకంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాల్లో మహిళలపై జరుగుతున్న దాడులు, హింసాత్మక ఘటనలు, మౌలిక సదుపాయాల అభావం (రవాణా, విద్య, వైద్యం వంటి రంగాల్లో), ఉపాధి అవకాశాల కొరత వంటి సమస్యలను చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. అంతేగాక, గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ప్రభుత్వ పరంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు.ఈ మేరకు ఆమె నివేదిక సమర్పిస్తూ, కేంద్రం స్థాయిలో పటిష్ట నిర్ణయాలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ వినతులను పరిశీలించి, తగిన చర్యలు తీసుకుంటామని జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ చైర్మన్ అంటార్ సింగ్ ఆర్య హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో తిరుపతి పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ మద్దెల గురుమూర్తి కూడా పాల్గొన్నారు.

## ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా చోడవరం లో రక్తదాన శిబిరం విజయవంతం




**చోడవరం పెన్ పవర్ జూన్ 14,**ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకుని రాక్ ఫ్రెండ్స్ మరియు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు సంయుక్తంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం ఘనంగా జరిగింది.

ఈ సందర్భంగా సకురు కొటేశ్వరరావు తను 13వ సారి రక్తదానం చేశారు, ఇది ఇతరులకు స్ఫూర్తిదాయకంగా నిలిచింది. రక్తదానం చేయడం ద్వారా మనం ఒకరి ప్రాణాలను రక్షించగలము. అందరూ ముందుకొచ్చి రక్తదానం చేయాలి అని ఆయన పిలుపునిచ్చారు.

ఈ శిబిరంలో 50 మంది రక్తదాతలు పాల్గొన్నారు. వారందరికీ ధృవపత్రాలను అందజేశారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన రాక్ ఫ్రెండ్స్ సభ్యుల - నరేంద్ర, షణ్ముఖ, నాయుడు, చక్రీ, మధు, మూర్తి, సాయి కృషిని నిర్వాహకులు అభినందించారు

## లారీ ఢీ కొని స్పాట్ లో రెండు పాడి గేదెలు మృతి.





**లక్ష 30 వేలు నష్టపరిహారం చెల్లింపు.**

**కొయ్యూరు, పెన్ పవర్ జూన్ 14:**ప్రమదశాత్తు హైవే రోడ్డు లో చోటుచేసుకున్న దుర్ఘటనలో రోడ్డు పై వెళుతున్న రెండు పాడి గెదేలను లారీ ఢీ కొనటంతో అక్కడక్కడే రెండు పాడి గేదెలు మృతి చెందాయి.ఈ మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఎన్ హెచ్ 516హై వే రోడ్డు నిర్మాణంలో పనిచేస్తున్న ఒక వాటర్ ట్యాంకర్ కొయ్యూరు మండలం కాట్రగడ్డ సమీపంలో హై వే రోడ్డు పై రెండు పాడి గేదెలు వెళుతుండగా వాటిని వాటర్ ట్యాంకర్ ఢీ కొట్టంది. దీంతో ఆ గేదెలు అదే రోడ్డులో స్పాట్ లోనే మృతి చెందాయి. దీంతో ఇదే రోడ్డు లో వెళుతున్న పలువురు చూసిన ఈ సంఘటన పై హై వే రోడ్డు లో పనిచేస్తున్న వాహనదారులకు తెలపగా తమకెమి తెలియదని చెప్పటంతో పాడి గేదెల యాజమాని వెలుసురి రామారావు గ్రామస్తులతో చర్చించి గెదేలు మృతి చెందటానికి గల ఆచూకీ కోసం వెతుకుతున్న క్రమంలో హై వే రోడ్డు లో పనిచేస్తున్న ఒక లారీనీ మరో లారి లాక్కొని వెళుతున్న నేపథ్యంలో భాదితులు ఆయా లారీని లాక్కొనే కారణాలను తెలుసుకున్నారు. దీనిలో ఒక లారీకి ఎదుర పార్ట్ దెబ్బతిని ఉండగా అనుమానించిన కాట్రగడ్డ, నడింపాలెం గ్రామాల గిరిజనులు వాటిని నిలిపేశారు. దీంతో దెబ్బ తిన్న లారీకి మృతి చెందిన గేదే తల వెంట్రుకలు గుచ్చుకుని ఉండటం, యాకిస్నెంట్ అయిన ప్రదేశంలో లారీకి చెందిన ఎదుట మటగ్రర్ పడిఉండటంతో హై వే లారి ఢీ కొట్టడతోనే రెండు గేదెలు మృతి చెందినట్టు గుర్తించిన అనవాలతో ధ్రువీకరించారు. భా దితుడు ఎలుసూరి రామారావు చెందిన 2, గేదెలు రెండు లక్షల విలువ ఉంటుందని ,ఆ అమౌంట్ పూర్తిగా చెల్లిస్తేనే లారీలను వదులుతామని లేనిపక్షంలో కేసు పెడతానని తెలపటంతో గ్రామస్తులతో చర్చల అనంతరం లారీ యాజమాని 1.30 లక్షల రూపాయిలు రెండు గేదెలకు నష్టపరిహారం ఇచ్చేందుకు అంగీకరించారు . దీంతో సమస్య పరిష్కారం అయినట్టు నదింపాలెం గ్రామస్తులు, భదితుడు రామారావు తెలిపారు.

## రింతాడ గ్రామంలో విద్యుత్ సమస్యకు ముగింపు - స్పందించిన లైన్మెన్‌లకు గ్రామస్థుల కృతజ్ఞతలు





**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, జూన్ 14:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం రింతాడ గ్రామంలో గత ఐదు రోజులుగా ఒక ఫేస్‌కు కరెంట్ లేకపోవడంతో గ్రామస్తులు తీవ్ర అసౌకర్యం ఎదుర్కొన్నారు. ముఖ్యంగా రాత్రి వేళలలో చీకట్లోనే ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ సమస్యను గ్రామస్థులు లైన్మెన్‌కి తెలియజేసినప్పటికీ, విద్యుత్ ఫీజు పడిపోవడంతో తాత్కాలికంగా పనులు నిలిచిపోయాయి.గ్రామంలో విద్యుత్ అంతరాయం ఒక వారం పాటు కొనసాగుతున్న విషయాన్ని గమనించిన ఉప సర్పంచ్ సోమేశ్ కుమార్, వెంటనే స్పందించి లైన్మెన్ నారాయణమూర్తి కి ఫోన్ ద్వారా సమస్యను వివరించారు.వెంటనే స్పందించిన నారాయణమూర్తి శనివారం ఉదయం 10 గంటలకు సిబ్బందితో కలిసి గ్రామానికి చేరుకొని, అవసరమైన మరమ్మతులు పూర్తి చేశారు.ఈ మరమ్మతుల పనిలో లైన్మెన్ రామకృష్ణ, హెల్పర్ లైన్మెన్ నాగేశ్వరరావు, ప్రసాద్ తదితరులు పాల్గొని విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. దీంతో గ్రామం మరోసారి వెలుగులోకి వచ్చి, ప్రజల్లో ఆనందం నెలకొంది.ఈ సందర్భంగా స్పందించి త్వరితగతిన చర్యలు తీసుకుని ఇబ్బందిని పరిష్కరించిన విద్యుత్ శాఖ సిబ్బందికి ు ముఖ్యంగా నారాయణమూర్తి, రామకృష్ణ, నాగేశ్వరరావు, ప్రసాద్ లకు గ్రామస్తులు మరియు ఉప సర్పంచ్ సోమేశ్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు

## కొండ శిఖర గిరిజనులకు తీరని కష్టాలు.

**సొంతంగా రోడ్డును నిర్మించుకుంటున్న వల్లాడ గ్రామస్తులు.**



**గుమ్మలక్ష్మీపురం జూన్ 14. పెన్ పవర్.** మండలంలో గల లోముట రాయగడజము పంచాయతీ.వల్లాడ గ్రామ ప్రజల కష్టాలు నేటి నుండి ఇప్పటివరకు సరైన రహదారి సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ సందర్భంగా వల్లాడ గ్రామ ప్రజలు మీడియాతో మాట్లాడుతూ. మా గ్రామానికి గత2021 లో పంచాయతీరాజ్ ద్వారా కోటి 80 లక్షల రూపాయలతో రోడ్డును ప్రారంభించారు ఆ రోడ్డు సక్రమంగా పూర్తవ్వకముందే నిలిపివేశారు ఏ కారణం చేత రోడ్డును ఆపేశారు అనేది మా గ్రామస్తులు ఎవరికీ తెలియదు. అంతేకాక మధ్యలోనే నిలిపివేయడం వలన వర్షకాలం వచ్చేసరికి నడవడానికి సరైనా రహదారి లేక. జ్వరం వచ్చిన గర్భిణీలను హాస్పటల్ కు తరలించాలన్న డోలీమోతల్లో ఏరియా హాస్పిటల్ కు తీసుకొని వెళ్ళవలసి వస్తుంది ఆ సందర్భంలో ఒక్కొక్కసారి ప్రాణాప్య కూడా జరిగిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి అని. వల్లాడ గ్రామస్తులు కన్నీరు మున్నీరై ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యవసర సరుకులు తెచ్చుకునేందుకు రేషన్ బియ్యం తెచ్చుకునేందుకు రోడ్డు ఇబ్బందిగా ఉండడంతో మా గ్రామస్తులమందరము సొంతగా గుంతలను పూడ్చే కార్యక్రమం గత మూడు రోజులుగా చేస్తున్నామని. అన్నారు. ఇకనైనా కూటమి ప్రభుత్వం మా గిరిజనులపై దృష్టి పెట్టి మా కష్టాన్ని గుర్తించి రోడ్డుని పూర్తి చేస్తారని గ్రామస్తులందరము సంబంధిత అధికారులకు ప్రభుత్వానికి కోరుకుంటున్నాం అని గ్రామస్తులు వాపోయారు.

## ఎమ్మెల్యే గారు.... మీ ద్వంద వైఖరి ఏంటి సారూ...!

- భారత్ ఆదివాసీపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు



**కొయ్యూరు, పెన్ పవర్ జూన్ 14:** ఆర్ అండ్ బి రోడ్డు విస్తరణ విషయంలో మీ పార్టీ ద్వంద వైఖరి ఏమిటంటూ?పాడేరు వైసీపీ ఎమ్మెల్యే విశ్వేశ్వరాజును ఉద్దేశించి భారత్ ఆదివాసీపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు ప్రశ్నించారు.ఆర్ అండ్ బి రోడ్డు అక్రమ నిర్మాణాలను తొలగించి,విస్తరణ చేయాలని ఎమ్మెల్యే ప్రకటన సంతోషకరమే, కానీ ఆర్ అండ్ బి రోడ్డు స్థలాలపై అక్రమ నిర్మాణాలు చేస్తే,వాటిని తొలిగించాలని హై కోర్టు ఆదేశిస్తే, వైసీపీకి చెందిన జెడ్పీటీసీ, ఎంపీపీ,వైస్ ఎంపీపీ,ఎంపీటీసీ,సర్పంచ్ లు రోడ్డు ప్రక్కన అక్రమ నిర్మాణాలు తొలగిస్తే ఏజెన్సీ శవాల గుట్టగా,స్మశానంలాగా మారి పోతుందని తెగ గగ్గోలు పెడుతున్నారన్నారు. కొందరు నష్ట పరిహారం ఇవ్వాలని కోరారన్నారు. విశ్వేశ్వరరాజు వైసీపీకి చెందిన ఎమ్మెల్యేనే కాకుండా,పార్టీ జిల్లా అధ్యక్షుడుగా పార్టీకి చెందినవారిని ఎందుకు నిరోధించడం లేదన్నారు. మరోవైపు మాజీ ఎమ్మెల్యే, తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ గిడ్డి ఈశ్వరి వర్తక సంఘం వారితో కలసి అక్రమ నిర్మాణాలన్నీ సక్రమమే అంటూ జిల్లా కలెక్టర్ మీద ఒత్తిడి తేవడం తెలిసిన విషయమేనని, కేవలం ఆమెకు వ్యతిరేకంగానే మాత్రమే ఎమ్మెల్యే ఆర్ అండ్ బి రోడ్డు విస్తరణ విషయంలో హైకోర్టు ఆదేశాలను పాటించాలంటున్నారా? అనే సందేహం కలుగుతోందని అనుమానం వ్యక్తం చేశారు .ఈ అక్రమ నిర్మాణాలను తొలగించాలని హైకోర్టు ఆదేశాలు జారీ విషయంలో ఏజెన్సీ ప్రాంతానికి చెందిన పెద్ద,పెద్ద నాయకులు మాట్లాడకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందని, ఎన్నికల సమయంలో ఎంతో మంది నాయకులు ప్రజల పక్షాన ఉంటామని, ఇప్పుడు మొహం చాటేసారని ఆయన ఎద్దేవా చేసారు.

## ఎంతో బాధ్యత తీసుకొని యోగడే విజయ వంతం చేయాలి







**బిమిలి,పెన్ పవర్, జూన్ 14** :మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తేదీ 21న యోగడే సందర్భంగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాలతో తేదీ 21న జరగవలసిన కార్యక్ర మానికి మన భీమిలి నియోజకవర్గం మాజీ మంత్రి శాసనసభ్యులు గంటా శ్రీనివాస రావు ఆదేశాల మేరకు మధుర వాడ జోన్ 2 ఆరో వార్డు పిఎం పాలెం లో ఆరో వార్డు తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు మరియు రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి శ్రీనివాసరావు45,46, 48,49 సచివాలయం సిబ్బందితో మాట్లాడుతూ యోగ డే కార్యక్ర మాన్ని జీవీఎంసీ అధికారులు సచివాలయం సిబ్బంది ఆర్పీలు అందరూ ఎంతో బాధ్యతుని తీసుకొని దీన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు కూటమి ప్రభుత్వం ఏ విధమైన ఆదేశా లిచ్చిన దాన్ని సీరియస్ గా తీసుకొని పనిచే యాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో విశాఖ పార్ల మెంటు తెలుగు యువత అధ్యక్షులు గరే గురునాథ్ ఆరో వార్డు బిసి సెల్ అధ్యక్షులు రెడ్డి సత్య నారాయణ వర్మ జీవో పాపారావు సచివాలయం సిబ్బంది హను మంతరావు, కిరణ్,సునీల్,రమేష్,లక్షణ, రమే ష్,ఆర్ పి లు ఉదయ లక్ష్మి,కవిత,రూప తదిత రులు ఈ కార్యక్రమం పాల్గొని జయ ప్రదం చేయడం జరిగింది

# అన్నీ గ్రామపంచాయితీలలో కాంగ్రెస్ గెలవాలి




**హైదరాబాద్ పెన్ పవర్:** రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఖమ్మం నియోజకవర్గ పరిధిలోని రఘునాథపాలేం మండలంలోని 37 గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవాలని రఘునాథపాలెం మండలంలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. అందుకు అనుగునంగా అందరు కృషి చేయాలని . పదవులు అందరికి రావని, పని చేసే ప్రతి కార్యకర్త కాలర్ ఎగరవేసుకునేలా చేస్తానని ఏ ఒక్కరు కంగారు పడవద్దని, కష్టపడే వాళ్లకు పదవులు వచ్చే అవకాశం ఉందని భరోసా ఇచ్చారు. మీరు పదవులలో కూర్చుంటే మీరు నాకు ఇచ్చిన స్థానానికి విలువ ఉంటుందని, రాహుల్ గాంధీ నాయకత్వంలో కులగణన జరిగిందని, కులాగణన చేయగలిగిన దమ్ము ధైర్యం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికే ఉందని, రాహుల్ గాంధీ ఆలోచనలతో దేశ ప్రధాని మోడీ కులాగణన చెయ్యక తప్పడం లేదని, రేపు కర్ణాటక లో కులగణన జరుగనుందని, ఎస్సి జనాభా నిష్పత్తి ఆధారంగా ఉద్యోగాలు కూడా ఇస్తా అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారని, అభివృద్ధి గురించి నాకు గుర్తు చేయడమే అది అవ్వడం అవ్వకపోవడం నేను చూసుకుంటానని, నేను గెలిచిన తర్వాత రోజు విడిచి రోజు మీ మధ్యలో ఉంటున్నానని, నాకు మీరు ఇచ్చిన గౌరవం జన్మ జన్మలకు మర్చిపోనని, మీ గ్రామాల్లో ప్రతి గ్రామానికి మంచి నీళ్ళు ఇచ్చిన ఘనత నాదే,ఇప్పటికే 5, 6 వందల కోట్ల నిధులు తీసుకుని వచ్చా రఘునాథపాలెం మండలానికి, ఇంకా ఎన్ని వందల కోట్లు అయినా తీసుకుని వస్తానని, 21 వేల కోట్లు రైతు బంధు కింద ఇచ్చామని అన్నారు. గత ప్రభుత్వం తీసుకు వచ్చిన పథకాలతో పాటు కొత్త పథకాలు కూడా అందిస్తున్నామని,

ఉద్యోగస్తులు వారి బాకీలు, వారికి 5 డీఏ లు పెండింగ్ ఉన్నాయి వారికి 10 వేల కోట్లు ఇవ్వాల్సి ఉందని, అన్ని గత ప్రభుత్వం చేసి పోయిన ఘనతేనని అన్నారు. , అయిన అన్ని సంక్షేమ పథకాలు ఇచ్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి ముందుకు వెళ్తున్నారని, మీనాక్షీ నటరాజన్ వచ్చిన నాటి నుండి కష్టపడే వారికి పదవులు ఇవ్వాలని నిర్ణయించారని, మొన్న ఇచ్చిన మంత్రి పదవులలోనూ అందరికీ అవకాశం ఇచ్చామని, పదవులు ఊరికే రావు కష్టపడే వారికే వస్తాయని అన్నారు.

మీరు ఏ గ్రామానికి రమ్మంటే ఆగ్రామానికి వస్తానని, మీరు ఐక్యంగా లేకుంటే మీ మధ్యలో బిఆర్ఎస్ వాళ్ళు గొడవ పెట్టీ వాళ్ళు ఎగేసుకుని పోతారని ముఖ్య కార్తల సమావేశంలో మంత్రి తుమ్మల అన్నారు.

# గచ్చిబౌలి లో పలు పబ్బులపై ఎస్ఓటి దాడులు

**హైదరాబాద్ పెన్ పవర్:** గచ్చిబౌలిలోని పలు పబ్బులపై సైబరాబాద్ ఎస్వోటీ అధికారులు దాడులు నిర్వహించారు.ఎస్ఎల్ఎన్ టెర్మినల్ మాల్ లోని పబ్బుల్లో డ్రగ్స్ తనిఖీలు నిర్వహించారు. మాదకద్రవ్యాలను పసిగట్టే శునకాలను వినియోగంచారు. ఈ తనిఖీల్లో నలుగురికి డ్రగ్స్ పాజిటివ్ గా తేలింది. డీజీ ప్లేయర్ శివ సైతం డ్రగ్ పాజిటివ్ వచ్చినట్లు నిర్ధారించారు. రణ.

## పాలకోడేరులో డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు పర్యటన అనుమతుల్లేని భవంతిని కూల్చేయాలని ఆదేశం

**హైదరాబాద్ పెన్ పవర్:** పశ్చిమ గోదావరి జిల్లా పాలకోడేరులోని మంగయ్య చెరువు సమీపంలో ఎలాంటి అనుమతులు లేకుండా అర సెంటు స్థలంలో నిర్మిస్తున్న భవనాన్ని కూల్చేయాలని డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు అధికారులను ఆదేశించారు.పాలకోడేరులో సీసీ రోడ్ల ప్రారంభోత్సవా నికి విచ్చేసిన ఆయన పక్కనే నిర్మిస్తున్న భవనాన్ని చూసి అధికారులను ప్రశ్నించారు.గ్రామకార్యదర్శి గోపి సమాధానమిస్తూ ఈ భవనానికి ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని, అయినా గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉద్యోగిని చంద్రావతి నిబంధనలకు విరుద్ధంగా నిర్మించేసారని తెలిపారు.

అనుమతులు లేకుండా బిల్డింగ్ నిర్మిస్తుంటే మీరేం చేస్తున్నారని రఘురామ మండిపడ్డారు. ఈ బిల్డింగును వెంటనే కూల్చివేయాలని అధికారులను ఆదేశించారు.

# తాడిపత్రిలో హై టెన్షన్

**హైదరాబాద్ పెన్ పవర్:** తాడిపత్రిలో మరోసారి హై టెన్షన్ వాతావరణం నెలకొంది. మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి తాడిపత్రి కి రావడానికి సిద్ధమైయారు. అయనను అడ్డుకోవడానికి తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి,టిడిపి నాయకులు,జెసి అనుచరులు సిద్దమయ్యారు,. ఈ నేపధ్యంలో జేసీ ప్రభాకర్ రెడ్డి ఇంటి వద్దకు టిడిపి నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి తాడిపత్రికి రాకుండా తిమ్మంపల్లి వద్ద పోలీసులు అడ్డుకున్నారు. నోటీసులు ఇవ్వాలని పెద్దారెడ్డి రోడ్డు పైనే బైఠాయించారు.

# శ్రీవారి సేవలో ప్రముఖులు

**హైదరాబాద్ పెన్ పవర్:** తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. వారికి టీటీడీ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు.వీఐపీ ప్రారంభ దర్శనంలో శ్రీవారిని దర్శించుకున్న పలువూరు ప్రముఖులు మంత్రి నారాయణ ఎల్ అండ్ టీ ఛైర్మన్ ఎస్ న్ సుబ్రమణ్యన్,మాజీ మంత్రి మోపిదేవి వెంకటరమణ.దర్శించుకున్నారు.దర్శనానంతరం ఆయనకి ఆలయంలోని రంగనాయకుల మండపంలో వేద ఆశీర్వచనం అందించగా, అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు.

# దమ్ముంటే నిరూపించండి వైసీపీకి లోకేష్ మరో సవాల్

**హైదరాబాద్ పెన్ పవర్:** తల్లికి వందనం డబ్బులో రూ.2వేలు తన ఖాతాలో పడుతున్నట్లు చేస్తున్న ఆరోపణలను దమ్ముంటే నిరూపించాలని, లేకుంటే చట్టప్రకారం ముందకు వెళతానని విద్యా, ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆర్టీజీ శాఖల మంత్రి నారా లోకేష్ వైసీపీకి సవాల్ విసిరారు. "తల్లికి వందనం పథకంలో రూ.2 వేలు లోకేష్ ఎకౌంటులో పడుతున్నాయని ఫేక్ ప్రచారం చేస్తున్నారు. మీకు 24 గంటలు టైం ఇస్తున్నా.. దమ్ముంటే, అది నిరూపించండి. లేదంటే తప్పు అయిపోయిందని ఆ స్టేట్మెంట్ వెనక్కి తీసుకోండి. లేదంటే, మీ పైన చట్ట ప్రకారం చర్యలు ఉంటాయి. మీ ఫేక్ ప్రచారంపై కఠినమైన చర్యలు ఉంటాయి" అని వైసీపీని మంత్రి లోకేష్ హెచ్చరించారు.

## ఏపీలో టాలీవుడ్ కు మంచి రోజులేనా

# సీఎంతో పెద్దల భేటీ




**హైదరాబాద్ పెన్ పవర్:**
: ఆంధ్ర ప్రదేశ్ లో కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయింది. ఎట్టకేలకు సినీ పరిశ్రమకు చెందిన ప్రముఖులు ఏపీ సీఎం చంద్రబాబును కలవనున్నారు. వాస్తవానికి అధికారం చేపట్టిన తొలినాళ్లలోనే ముఖ్యమంత్రిని సినీ ప్రముఖులు కలవడం ఆనవాయితీగా వస్తోంది. కానీ ఏపీలో మాత్రం ఆ పరిస్థితి కనిపించలేదు. తెలుగు చిత్ర పరిశ్రమ ప్రముఖులు మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భం లేదు. అయితే సినీ పరిశ్రమకు చెందిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు మాత్రం సినీ పెద్దలు కలిశారు. శుభాకాంక్షలు తెలిపారు. పనిలో పనిగా తెలుగు చిత్ర పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలను వివరించే ప్రయత్నం చేశారు. అయితే సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించుకుందామని సినీ పరిశ్రమ పెద్దలతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. త్వరలో మీరంతా సీఎం చంద్రబాబును కలవాలని సూచించారు. అయితే ఇటీవల హరిహర వీరమల్లు సినిమా విడుదల ప్రకటన వచ్చింది. అంతకంటే ముందే సినిమా థియేటర్ల బంద్ ప్రతిపాదన వచ్చింది. దీంతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కార్యాలయం నుంచి ప్రత్యేక ప్రకటన వచ్చింది. చిత్ర పరిశ్రమ కోసం తాను కృషి చేస్తుంటే తనకి రిటర్న్ గిఫ్ట్ ఇస్తారా? అంటూ పవన్ కళ్యాణ్ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. అటు తర్వాత జరిగిన పరిణామాలతో ఈ నెల 15న సినీ పరిశ్రమ పెద్దలు ఏపీ సీఎం చంద్రబాబును కలిసేందుకు అపాయింట్మెంట్ తీసుకున్నారు.ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో చిత్ర పరిశ్రమ విస్తరించే ప్రయత్నం జరగడం లేదు. కేవలం హైదరాబాద్ కు సినిమా షూటింగులు పరిమితం అయ్యాయి. ఆంధ్రప్రదేశ్ కేవలం సినిమా మార్కెట్ కు పరిమితం అయింది. విశాఖలో షూటింగులు జరుగుతున్నా హైదరాబాద్ స్థాయిలో మాత్రం సాగడం లేదు. అవుట్ డోర్ షూటింగ్ లలో భాగంగా గోదావరి జిల్లాల్లో సైతం మునుపటి మాదిరిగా జరగడం లేదు. విజయవాడ తో పాటు తిరుపతి పరిసర ప్రాంతాలు షూటింగులకు అనుకూలంగా ఉన్నా సినీ నిర్మాతలు పెద్దగా ఆసక్తి చూపడం లేదు. అటు విశాఖ మన్య ప్రాంతం సినిమా షూటింగులకు అనుకూలం. అయితే ఏపీలో సినీ పరిశ్రమ విస్తరణకు ఇదే సరైన సమయం. ఎందుకంటే ఏపీ ప్రభుత్వం పర్యాటక రంగ అభివృద్ధికి కూడా ఎంతో ప్రాధాన్యం ఇస్తోంది. అందుకే ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సినీ పరిశ్రమ విస్తరణకు.. ఆ రంగ ప్రముఖులకు కీలక సూచనలు ఇస్తే మంచిదన్న అభిప్రాయం వ్యక్తం అవుతోందిసినిమా మాధ్యమం పై ఆధారపడి వేలాది మంది బతుకుతున్నారు. అలాగే ఇదో ఎంటర్టైన్మెంట్రంగంగా ఉంది. ప్రజలకు వినోదం పంచుతోంది. అయితే సినిమాల మాటున దోపిడీ జరుగుతోందన్న అభిప్రాయం ప్రజల్లో ఉంది. ప్రధానంగా సినిమా థియేటర్ల లో టికెట్ల ధరలు సామాన్యుడికి అందనంత దూరంలో ఉన్నాయి. అక్కడ లభించే కూల్ డ్రింక్స్, ఆహార పదార్థాలు కొనుగోలు చేయాలంటే సామాన్యుడికి వీలుపడదు. సెలవు రోజున సగటు చిన్న కుటుంబం సినిమాకు వెళ్తే.. జేబులో వెయ్యి రూపాయలు ఉండాల్సిందే. అంతలా బాదుడు ఉంటోంది. ఒక సినిమా పది రోజులు ప్రదర్శిస్తేనే హిట్ టాక్ వచ్చే రోజులు ఇవి. అందుకే ఆ కొద్ది రోజుల్లోనే ప్రేక్షకుడి నుంచి బాదుడు తప్పడం లేదు. అందుకే థియేటర్లకు రాయితీలు ఇవ్వాలి. ఆపై సినిమా షూటింగులకు తగ్గట్టు ఏపీని విస్తరించాలి. స్థానిక కళాకారులకు ప్రోత్సాహం ఇవ్వాలి. ఇవి చేస్తేనే ఏపీలో సినీ పరిశ్రమ విస్తరిస్తుంది. నలుగురికి ఉపాధి దొరుకుతుంది.రాష్ట్ర విభజనజరిగి 11 సంవత్సరాలు అవుతోంది. కానీ ఇంతవరకు తెలుగు సినీ పరిశ్రమ విస్తరణ జరగలేదు. అదిగో ఇదిగో అంటూ కాలయాపన తప్ప కార్యరూపం దాల్చలేదు. సినీ పరిశ్రమ ద్వారా తెలంగాణకు ఆదాయం వస్తుంటే.. మార్కెట్ విస్తరణకు మాత్రం ఏపీ ఉపయోగపడుతోంది. చిన్న సినిమాల నుంచి పెద్ద సినిమాల వరకు ఎవరికీ వారే సినిమా టిక్కెట్ల ధర పెంపునకు ఏపీ ప్రభుత్వ అనుమతి తీసుకుంటున్నారు. కానీ ఏపీలో చిత్ర పరిశ్రమ విస్తరించాలన్న ప్రయత్నం జరగడం లేదు. ఏపీలో చిత్ర పరిశ్రమ విస్తరణకు అవసరమైన అనుకూల పరిస్థితులు ఉన్నాయి. కానీ ఎక్కడో ప్రయత్న లోపం జరుగుతోంది. ఆపై సినీ పరిశ్రమ నుంచి కూడా మద్దతు కరువవుతోంది. ఇటువంటి పరిస్థితుల్లో ఏపీ సీఎం చంద్రబాబుకు సినీ పరిశ్రమ పెద్దలు కలవనుండడం ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే ఈ కలయిక మర్యాదపూర్వకంగా కాకుండా.. ఏపీలో పరిశ్రమ విస్తరణ, సగటు ప్రేక్షకుడకు అదనపు బాదుడు లేకుండా వినోదం పంచడం వంటి చర్యలపై దృష్టి పెడితే ఎంతో మేలు. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# గద్గర్ అవార్డ్స్ లో గద్దర్ మిస్సింగ్




**హైదరాబాద్ పెన్ పవర్:** ఖ
ఏం చేసినా వివాదమే.. ఏదో ఒక లోపమే.. సోషల్ మీడియాలో రభస అవుతున్నది. ప్రధాన మీడియా దెప్పి పొడుస్తోంది. అయినప్పటికీ రేవంత్ ప్రభుత్వం ఏమీ చేయలేకపోతోంది. చివరికి ప్రభుత్వానికి చీమకుట్టినట్టుగా కూడా ఉండడం లేదు.. ఇలా ఎందుకు జరుగుతోందో అర్థం కావడం లేదు. ప్రభుత్వ వైఫల్యమా? విపరీతమైన నిర్లక్ష్యమా? అనేది అంతు పట్టడం లేదు .

అప్పుడెప్పుడో కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నంది అవార్డుల ప్రధానోత్సవం జరిగింది. ఆ తర్వాత ఇప్పటివరకు ఆ పురస్కారాలను ఇచ్చింది లేదు. కెసిఆర్ ప్రభుత్వం మొత్తానికే ఆ అవార్డులను కోల్డ్ స్టోరేజ్ లో పడేసింది. దాదాపు దశాబ్ద కాలంగా తెలుగు చిత్ర పరిశ్రమకు ప్రభుత్వం తరఫున అవార్డులు ఇచ్చింది లేదు. ఈ నేపథ్యంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత.. తెలుగు చిత్ర పరిశ్రమకు సంబంధించి పురస్కారాలు అందించాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా తెలంగాణలో వాగ్గేయకారుడుగా.. తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక పోషించిన గద్దర్ స్మృత్యర్థం అవార్డును ప్రకటించారు రేవంత్ రెడ్డి. గద్దర్ పేరు మీద ఉత్తమ చిత్రాలకు, ఉత్తమ నటినటులకు, సాంకేతిక నిపుణులకు, ఇతర బృందాలకు పురస్కారాలను అందిస్తామని వెల్లడించారు. అంతేకాదు అవార్డుల కమిటీని కూడా ఏర్పాటు చేశారు. సినీ నటి జయసుధ, ప్రఖ్యాత నిర్మాత దిల్ రాజులతో ఒక బృందాన్ని ఏర్పాటు చేసి ఉత్తమ చిత్రాలు, ఉత్తమ నటీనటులు, ఇతర సాంకేతిక బృందాలకు అవార్డులను ప్రకటించింది ప్రభుత్వం. శనివారం అవార్డుల ప్రధానోత్సవం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసింది. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ.. ప్రభుత్వం చేసిన తప్పు వివాదంగా మారింది. సోషల్ మీడియాలో పెను ప్రకంపనలు సృష్టిస్తోంది.గద్దర్ అవార్డుల ప్రధానోత్సవానికి సంబంధించి ముద్రించిన ఆహ్వాన పత్రికలో రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, దిల్ రాజు ఫోటోలను మాత్రమే ప్రచురించారు. గద్దర్ అవార్డుకు సంబంధించిన ప్రతిమను కూడా అందులో ప్రముఖంగా చూపించారు. అయితే టీజీఎఫ్ఏ పేరుమీద ఈ ఆహ్వాన పత్రికను ముద్రించారు. అయితే ఈ ఆహ్వాన పత్రికలో గద్దర్ ఫోటోను ముద్రించడం మర్చిపోయినట్టున్నారు. ఆహ్వాన పత్రిక ఒక్కసారిగా వెలుగులోకి రావడంతో వివాదం మొదలైంది. అసలే ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టడానికి.. బజార్లో నిలబెట్టడానికి భారత రాష్ట్ర సమితి శతవిధాలుగా ప్రయత్నాలు చేస్తోంది. ఈలోగా ఈ ఆహ్వాన పత్రిక విషయం వెలుగులోకి రావడంతో సోషల్ మీడియాలో భారత రాష్ట్ర సమితి నెగిటివ్ ప్రచారానికి శ్రీకారం చుట్టింది.. ఇన్నేళ్లపాటు అవార్డులు ఎందుకు ఇవ్వలేదు? అనే విషయాన్ని పూర్తిగా మర్చిపోయి%ొ% అధికారంలో ఉన్నప్పుడు గద్దర్ కు అపాయింట్మెంట్ ఇవ్వని విషయాన్ని పక్కనపెట్టి.. రేవంత్ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టడానికి ప్రయత్నాలు చేస్తోంది.అయితే ఇంత జరుగుతున్నప్పటికీ.. ఇంతలా నెగటివ్ ప్రచారం చోటు చేసుకున్నప్పటికీ ప్రభుత్వం తరఫునుంచి ఇంతవరకు ఒక్కరు కూడా మాట్లాడలేదు. అఫ్ కోర్స్ ఇటీవల

కాలంలో భారత రాష్ట్ర సమితి ఎన్ని రకాలుగా ఆరోపణలు చేసినా.. ఏ స్థాయిలో విమర్శలు చేసినా.. కాంగ్రెస్ పార్టీ నుంచి స్పందన ఉండటం లేదు. ఆ పార్టీలో అధికార ప్రతినిధులు ఉన్నామంటే ఉన్నారు. పదవుల కోసం పైరవీలు చేయడం తప్ప.. ఢిల్లీ చుట్టూ ప్రదక్షిణలు చేయడం తప్ప.. వారు పార్టీ కోసం చేస్తున్నది ఏమీ లేదని కార్యకర్తలు ఆరోపిస్తున్నారు. ఇక ఎప్పటి లాగానే భారత రాష్ట్ర సమితి సోషల్ మీడియాలో రెచ్చిపోతోంది. యధావిధిగా కాంగ్రెస్ పార్టీ నిశ్శబ్దంగా ఉండిపోతుంది. పాపం చేసింది కూడా చెప్పుకోలేని దుస్థితి కాంగ్రెస్ పార్టీది. చేసే పనిలో ఫర్ఫెక్షన్ వదిలేసి వివాదాల పాలయ్యే దారుణం ఆ నాయకత్వానిది.. పాపం రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. ఎప్పుడు తన తప్పులు సరిదిద్దుకుంటుందో.. ఎప్పుడు వివాదాలకు ఆస్కారం ఇవ్వకుండా చూసుకుంటుందో..

# డుప్లెసిస్ కెప్టెన్సీ అదుర్స్: చివరి ఓవర్లో 9 పరుగులు.. పార్ట్ టైం బౌలర్ మ్యాజిక్



**హైదరాబాద్ పెన్ పవర్:** గెలవాలంటే చివరి ఓవర్లో 9 పరుగులు చేయాలి. ఈ సమయంలో క్రీజ్ లో ఉన్న బ్యాటర్ కంటే కూడా బౌలర్ పైనే ఎక్కువగా ఒత్తిడి ఉంటుంది. విజయానికి చివరి ఓవర్లో 15 పరుగులు ఉన్నప్పటికీ స్టార్ బౌలర్లను సైతం నమ్మలేని పరిస్థితి.
అయితే ఫాఫ్ డుప్లెసిస్ మాత్రమే ఒక పార్ట్ టైం బౌలర్ కు బంతి అప్పగించి తమ జట్టుకు విజయాన్ని అందించాడు. మేజర్ లీగ్ క్రికెట్ లో శనివారం (జూన్ 14) ముంబై ఇండియన్స్ న్యూయార్క్, టెక్సాస్ సూపర్ కింగ్స్ జట్ల మధ్య మ్యాచ్ లో ఈ సూపర్ చివరి ఓవర్ డ్రామా చోటు చేసుకుంది. 187 పరుగుల లక్ష్య ఛేదనలో బరిలోకి దిగిన ఎంఐ న్యూయార్క్.. చివరి ఓవర్లో 9 పరుగులు చేస్తే విజయం సాధిస్తుంది. ఈ దశలో చివరి ఓవర్ వేయడానికి లెగ్ బ్రేక్ స్పిన్నర్ మొహమ్మద్ మొహ్సిన్ సిద్ధంగా ఉన్నాడు. అయితే డుప్లెసిస్ మాత్రం చివరి ఓవర్ న్యూజిలాండ్ పార్ట్ టైం బౌలర్ డారిల్ మిచెల్ చేతికి ఇచ్చాడు. అప్పటికే మూడు ఓవర్లలో 50 పరుగులిచ్చి భారీగా పరుగులిచ్చిన మిచెల్ కు బౌలింగ్ ఇవ్వడంతో సూపర్ కింగ్స్ ఫ్యాన్స్ ఒక్కసారిగా షాక్ అయ్యారు. మిచెల్ కెప్టెన్ నమ్మకాన్ని నిలబెట్టాడు. వేరియేషన్స్ చూపిస్తూ ఆరు చక్కని బంతులను వేశాడు. 9 పరుగులు కావాల్సిన దశలో కేవలం 5 పరు గులే ఇచ్చి మ్యాచ్ ను గెలిపించాడు. నాలుగో బంతికి పరుగులేమీ రాకపోగా.. మిగిలిన ఐదు బంతుల్లో 5 సింగిల్స్ వచ్చాయి. లోయర్ ఆర్డర్ బ్యాటర్లు నవీన్ ఉల్ హక్, థిల్లాన్ ఉండడం వలన పరుగులు రాలేదు. దీంతో టెక్సాస్ సూపర్ కింగ్స్ 3 పరుగుల తేడాతో థ్రిల్లింగ్ విక్టరీ కొట్టింది. ఈ మ్యాచ్ లో మొదట బ్యాటింగ్ చేసిన టెక్సాస్ సూపర్ కింగ్స్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 185 పరుగులు చేసింది. లక్ష్య ఛేదనలో ఎంఐ న్యూయార్క్ 8 వికెట్ల నష్టానికి 182 పరుగులకే పరిమితమై 3 పరుగుల తేడాతో ఓడిపోయింది.


# కొత్త క్యాచింగ్ రూల్.. ఇకపై బౌండరీ దగ్గర అలా పడితేనే ఔట్





**హైదరాబాద్ పెన్ పవర్:** క్రికెట్ లో ఐసీసీ బౌండరీల దగ్గర పట్టే క్యాచ్ ల విషయంలో మెరిల్‌బోన్ క్రికెట్ క్లబ్ క్రికెట్‌లో కొత్త క్యాచ్ నియమాన్ని తీసుకురాబోతున్నాయి. బ్యాటర్ బంతిని బౌండరీని తరలించే క్రమంలో బౌండరీ దగ్గర ఫీల్డర్లు చేసే విన్యాసాలు ఆశ్చర్యకరంగా కనిపిస్తాయి. సిక్సులు, ఫోర్లు వెళ్లే బంతిని ఫీల్డర్లు తమ అత్యుత్తమ ఫీల్డింగ్ సామర్థ్యాలతో అడ్డుకొని అద్భుతమైన క్యాచ్ లు అందుకుంటారు. ఈ క్రమంలో బౌండరీని పదే పదే దాటుతూ ఆ తర్వాత లోపలికి వచ్చి క్యాచ్ అందుకోవడం చూస్తూనే ఉంటాం. ఇలాంటి క్యాచ్ లతో బ్యాటర్లకు అన్యాయం జరుగడమే కాదు.. వివాదాలకు దారి తీస్తున్నాయి. దీంతో ఈ రూల్ కు చెక్ చెబుతూ మెరిల్‌బోన్ క్రికెట్ క్లబ్ కీలక ప్రకటన చేసింది. ఈ రూల్ ప్రకారం బౌండరీ లైన్ వెలుపల అనేక సార్లు గాల్లోకి ఎగిరి బంతిని పట్టుకునే క్యాచ్‌లను నాటౌట్ గా పరిగణించనున్నారు. ఫీల్డర్ బౌండరీ రోప్ దాటి ఉన్నప్పుడు బంతిని ఒక్కసారి మాత్రమే తాకగలడు. మొదటి టచ్ తర్వాత, క్యాచ్ పూర్తి చేయడానికి ఫీల్డర్ ఫీల్డ్ లోపలికి రావాలి. గతంలో ఒక ఫీల్డర్ బౌండరీ దాటి బంతిని గాల్లోకి అనేకసార్లు విసిరేయవచ్చు. పాదాలు బౌండరీ లైన్ తాకకపోతే ఎన్ని సార్లైనా బౌండరీ రోప్ టచ్ చేయవచ్చు. కానీ ఇప్పుడు ఒకసారి మాత్రమే బౌండరీ రోప్ దాటాలి. అదే విధంగా బంతిని ఫీల్డర్ మొదటిసారి బౌండరీ వెలుపల నుంచి తాకిన సమయంలో.. అది క్యాచ్‌గా పరిగణించాలంటే ఆ ఫీల్డర్ తప్పనిసరిగా మైదానం లోపల ల్యాండ్ అవ్వాలి. లేకపోతే తన సహచరుడు క్యాచ్ పూర్తి చేసే ముందు ఫీల్డర్ తిరిగి మైదానంలోకి రాలేకపోతే బౌండరీగా లెక్కిస్తారు.

# ట్రోలింగ్ నుంచి స్టాండింగ్ ఒవేషన్ వరకు: బవుమాకు లార్డ్స్ ప్రేక్షకులు అరుదైన గౌరవం





**హైదరాబాద్ పెన్ పవర్:** ఆస్ట్రేలియాతో జరుగుతున్న వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో సౌతాఫ్రికా కెప్టెన్ టెంబా బావుమా అద్భుత ఇన్నింగ్స్ ముగిసింది. మూడో రోజు సౌతాఫ్రికా 2 వికెట్ల నష్టానికి 70 పరుగులు వద్ద బ్యాటింగ్ చేసిన ఈ సఫారీ కెప్టెన్ నాలుగో రోజు 66 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద ఔటయ్యాడు. నాలుగో రోజు బ్యాటింగ్ కు దిగి ఓవర్ నైట్ స్కోర్ కు ఒక్క పరుగు మాత్రమే జోడించాడు. కమ్మిన్స్ వేసిన ఇన్నింగ్స్ 59 ఓవర్ చివరి బంతిని బవుమా బ్యాట్ ఎడ్జ్ తీసుకొని వికెట్ కీపర్ చేతుల్లోకి వెళ్ళింది. దీంతో జట్టు స్కోర్ 217 పరుగుల వద్ద సౌతాఫ్రికా మూడో వికెట్ కోల్పోయింది. బవుమా ఔటై పెవిలియన్ కు వెళ్తున్న సమయంలో లార్డ్స్ క్రికెట్ గ్రౌండ్‌లో ప్రేక్షకులు స్టాండింగ్ ఒవేషన్ ఇచ్చారు. ప్రోటీస్ కెప్టెన్ ఆటకు ప్రేక్షకులు లేచి నిలబడి చప్పట్లు కొడుతున్న
వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారుతోంది. మూడో రోజు ఇన్నింగ్స్ ప్రారంభంలో హామ్ స్ట్రింగ్‌తో ఇబ్బంది పడినా జట్టు కోసం పట్టుదలతో బ్యాటింగ్ చేశాడు. చికిత్స అందించినప్పటికీ.. పరుగెత్తడం కష్టంగా ఉన్నప్పటికీ బవుమా పోరాడిన తీరు అద్భుతమనే చెప్పాలి. మార్క్రంతో కలిసి బవుమా మూడో వికెట్ కు 147 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పి జట్టును విజయ తీరాలకు చేర్చాడు.
మ్యాచ్ విషయానికి వస్తే సౌతాఫ్రికా విజయం దిశగా దూసుకెళ్తుంది. నాలుగో రోజు ఆటను ప్రారంభించిన సఫారీలు ప్రస్తుతం 71 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 242 పరుగులు చేసింది. ఓవర్ నైట్ బ్యాటర్ బవుమా (66), స్టబ్స్ (8) ఔటయ్యారు. క్రీజ్ లో మార్క్రం (120) ఉన్నాడు. సౌతాఫ్రికా గెలుపుకు మరో 40 పరుగులు అవసరం. మరోవైపు ఆస్ట్రేలియా గెలవాలంటే 6 వికెట్లు తీయాల్సి ఉంది.

# గోపీచంద్ 33..ఇద్దరికీ విషమ పరీక్షే!

టాలీవుడ్‌లో ఉన్న టాలెంటెడ్, అండ్ హీమాన్ ఫిజిక్ ఉన్న హీరోల్లో గోపీచంద్ ఒకరు. హరీఓగా కెరీర్ ప్రారంభించి మళ్లీ విలన్‌గానూ నటించి ఆకట్టుకున్న గోపీచంద్ ఆ తరువాత కథానాయకుడిగా తన మార్కు సినిమాలతో ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటూ వస్తున్నారు. అయితే ఇంత టాలెంట్ ఉన్న ఈ హీరో కమర్షియల్ హిట్ మాట విని ఏళ్లవుతోంది. – సీటీమాం– తో ఫరవాలేదు అనిపించుకున్నా కమర్షియల్ బ్లాక్ బస్టర్లని మాత్రం ఇంత వరకు సొంతం చేసుకోలేకపోయాడు.మారుతిని నమ్మి – పక్కా కమర్షియల్ అన్నా..శ్రీవాసుని నమ్మి రామబాణం వేసినా.. కన్నడ దర్శకుడిపై నమ్మకంతో – భీమా– చేసినా ఫలితం లేకుండా పోయింది. చివరికి శ్రీను వైట్ల హిట్టిస్తాడని విశ్వసిస్తే – విశ్వం– అడ్రస్ లేకుండా పోయింది. హిట్ సినిమా చేయాలని, ట్రాక్‌లోకి మళ్లీ రావాలని గోపీచంద్ చేయని ప్రయత్నం లేదు. ఈ నేపథ్యంలో తను సంకల్ప్‌రెడ్డిని నమ్మి ఓ భారీ యాక్షన్ డ్రామాని చేస్తున్నాడు. – ఘాజీ– సినిమాతో దర్శకుడిగా మంచి గుర్తింపుని సొంతం చేసుకున్న సంకల్ప్‌రెడ్డి ఆ తరువాత అంతరిక్షం 9000 KMPH, హిందీతో IB71 సినిమాలు చేసి నిరాశపరిచాడు.




ఇప్పుడు హిట్టు కోసం ఎదురు చూస్తున్న గోపీచంద్‌తో కలిసి ఓ భారీ ఫాంటసీ యాక్షన్ డ్రామాకు శ్రీకారం చుట్టాడు. సిల్వర్ స్క్రీన్స్ బ్యానర్‌పై ఈ మూవీని శ్రీనివాస చిట్టూరి నిర్మిస్తున్నారు. గోపీచంద్ బర్త్‌డే సందర్భంగా ఈ మూవీ గ్లింప్స్‌తో పాటు హీరో లుక్‌ని విడుదల చేశారు. గ్లింప్స్‌లో గోపీచంద్ లుక్, ఆయన మేకోవర్, వారియర్‌గా కనిపిస్తున్న తీరు సినిమాపై అంచనాల్ని పెంచేస్తోంది. కెరీర్ ప్రారంభం నుంచి కొత్త తరహా కథలకు ప్రాధాన్యతనిచ్చే సంకల్ప్‌రెడ్డి ఈ ప్రాజెక్ట్ కోసం సరికొత్త వారియర్ కథని ఎంచుకున్నట్టుగా తెలుస్తోంది. మ్యాచో మ్యాన్‌గా పేరు తెచ్చుకున్న గోపీచంద్‌కి కావాల్సింది ఇలాంటి కథే కావడం, ఆయన గెటప్ కూడా అందుకు తగ్గట్టుగా ఉండటంతో ఈ ప్రాజెక్ట్‌పై అందరి దృష్టి పడింది.
అయితే చాలా కాలంగా సరైన హిట్టు కోసం ఎదురు చూస్తున్న హీరో గోపీచంద్‌కు, ఘాజీ తరువాత హిట్టు మాట వినని దర్శకుడు సంకల్ప్‌రెడ్డికి ఈ ప్రాజెక్ట్ ఓ విషమ పరీక్ష అని చెప్పక తప్పదు. వీరిద్దరు చాలా కాలంగా సక్సెస్ కోసంఎదురు చూస్తున్న నేపథ్యంలో ఈ సినిమా వారి కెరీర్‌కు కీలకంగా మారనుంది. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని దర్శకుడు సంకల్ప్‌రెడ్డి, హీరో గోపీచంద్ ఈ ప్రాజెక్ట్‌ని నెవర్ బిఫోర్ అనే స్థాయిలో తెరపైకి తీసుకురాగలిగితే అనుకున్నట్టుగా ఇద్దరూ బ్లాక్ బస్టర్ హిట్‌ని అందుకోవడం ఖాయం.



హరి హర వీర మల్లు ప్రమోషన్స్ ప్రారంభించిన నిధి అగర్వాల్



ఎత్నిక్ గ్లామ్‌లో శ్రీముఖి యాంక రింగ్ హార్ట్స్

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com